## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:51 | ఆదివారం 14-09-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


•మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
•రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

# దేశానికి మణిహారం మణిపూర్





మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ– భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు.

పేజీ 2లో ▶

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

•యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
•మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
•ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

2 లో

## జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

•క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
•కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
•22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
•భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ




2 లో

## రాహుల్ ప్రధాని కావడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి: మహేశ్‌కుమార్ గౌడ్





2 లో

## సమస్యలు, సవాళ్లు దాటి.. సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం: సీఎం చంద్రబాబు

జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులని, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ప్రభుత్వం బదిలీలు చేసింది. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించింది. 26 జిల్లాల ఎస్పీలు చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు అంశాలపై ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు. 15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. మంత్రులు మరింత సమర్థంగా, ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం సూచించారు. సమస్యలు, సవాళ్లు దాటి సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం.. ఇప్పుడు పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులకు, ఉన్నతాధికారులకు సీఎం స్పష్టం చేశారు.






•తెలంగాణ ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్ కుటుంబం.. దోచుకున్న సొమ్ముకోసం లొల్లిపెట్టుకుంటున్నారని విమర్శించారు మంత్రి వివేక్ వెంకటస్వామి.

తెలంగాణ ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్ కుటుంబం.. దోచుకున్న సొమ్ముకోసం లొల్లిపెట్టుకుంటున్నారని విమర్శించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. మంచిర్యాల జిల్లా భీమారం మండలం కేంద్రంలో 134 మందితో కూడిన నూతన ముదిరాజ్ మహిళా సంఘం ఏర్పాటు చేసిన సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించారు మహిళా సంఘం సభ్యులు.

## వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు
పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు



2లో ▶

## సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు

రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు.



2లో ▶

## 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్



2 లో

## బోయిన్‌పల్లిలో మత్తుపదార్థాల తయారీ గుట్టురట్టు



2 లో

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

మొదటిపేజీ తరువాయి

ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

మొదటిపేజీ తరువాయి



భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ- కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలు దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

## బోయిన్‌పల్లిలో మత్తుపదార్థాల తయారీ గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

బోయిన్‌పల్లి: హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ గుట్టు రట్టయింది. స్థానిక పాత పాఠశాల భవనంలో ఆల్ఫాజోలం అనే మత్తుపదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. మత్తుమందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తున్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ ప్రధాని కావడమే లక్ష్యంగా యూత్

## కాంగ్రెస్ పని చేయాలి: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన యూత్‌కాంగ్రెస్ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ నుంచి రక్షించుకునేందుకు భాజపా పెద్దల దగ్గర కేసీఆర్ మోకరిల్లారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు స్పీకర్ పరిధిలోని అంశంగా మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించాల్సిందే: రేవంత్‌రెడ్డి

నికర, మిగులు, వరద జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోకూడదు.

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు బలమైన వాదనలు వినిపించాలి.

కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల వివరాలను ట్రిబ్యునల్‌కు సమర్పించాలి.

ఆంధ్రప్రదేశ్ చేస్తున్న అక్రమ నీటి తరలింపును ఆధారాలతో సహా నివేదించాలి.



హైదరాబాద్: కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నికర, మిగులు, వరద జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని స్పష్టం చేశారు. దిల్లీలో ఈ నెల 23 నుంచి 25 వరకు కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్‌లో విచారణ ఉన్న నేపథ్యంలో ట్రిబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

“కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాను సాధించేలా పట్టుబట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలి. కృష్ణా నదిపై ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందుంచాలి. గతంలో పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారు. నీటి వాటాల విషయంలో కేసీఆర్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. పాలమూరు, దిండి లాంటి ఎన్నో ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోయింది. ఏపీ అక్రమ నీటి తరలింపును ఆధారాలతో సహా ట్రిబ్యునల్‌కు నివేదించాలి.” అని రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్, సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ వోహ్రా, ఇరిగేషన్‌శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

మొదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

మొదటిపేజీ తరువాయి

దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోదీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

# దేశానికి మణిహారం మణిపూర్

మొదటిపేజీ తరువాయి



శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ‘మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రిబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు.

## గత పాలకుల నిర్లక్ష్యమే కారణం..

తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రిబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీఎంసీల నీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా ట్రిబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా ట్రిబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

- సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి
- మల్టీపర్పస్విధానాన్ని రద్దు చేయాలి




యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని ఉపసంహరించాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పైల్ల గణపతి రెడ్డి అన్నారు.శనివారం రోజున ఫేమస్ ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రెండో మహాసభ జరిగింది.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని,జీవో నెంబర్ 51 సమరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,బకాయి వేతనాలు చెల్లించాలని,గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వార సిబ్బందికి వేతనాలు చెల్లించాలి.ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులకు ప్రభుత్వము 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని,అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని అని అన్నారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులు ఆన్లైన్లో నమోదు గాని పేర్లను,ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.పంచాయతీ కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.గ్రామపంచాయతీ ఉద్యోగులు,కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యము, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠ ధామాలు తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారిగా పనులు చేస్తున్నావారికి గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అంటు వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు.2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51నివిడుదల చేసింది.వేతనాలను 8500 పెంచింది.వేతనాలకు పెంచుతూనే పంచాయతీ కార్మికులు మెడకు ఉరితాడులబిగిస్తూ,మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టింది.మల్టీపర్పస్పని విధానమువచ్చాక పాత కేటగిరి రద్దు చేశారు.ఎవరైనా ఏ పనినైనా చేయాలని నిబంధన పెట్టి బలవంతంగా పనులు చేయించడంతో,ఇతర పనులపై సిబ్బందికి నైపుణ్యం లేక అనేక జిల్లాల్లో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారము చెల్లించడము లేదు.మట్టి ఖర్చుల పేరుతో 5000 ఇచ్చి ప్రభుత్వం తన బాధ్యతలను తప్పుకుంటుంది.దీంతో కార్మికుల కుటుంబాలను ఆదుకునే దిక్కు లేక రోడ్డున పడుతున్నారని అన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనాలు అందజేస్తామని,హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆందోళన పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పంచాయతీ కార్మిక వేతనాలు చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులకు స్వాగతం అయిన పరిష్కారం చేపడతామని చెప్పి,ఇప్పటికి చేపట్టకపోవడం శోషనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్,మండల అధ్యక్ష కార్యదర్శులు మంద యాదగిరి,పాశం బాలయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు,బండారు శ్రీరాములు,సిల్వర్ రమేష్,ధరావత్ గోవింద నాయక్,పొట్ట నరసమ్మ,శోభ,మంద అండాలు,గడ్డం కిష్టమ్మ,మంద ఎంకమ్మ,చిన్న రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.అనంతరం రెండో మహాసభలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రెండో మహాసభ నూతన కమిటీ ఎన్నిక జరిగింది.11 మందితోని జరిగింది.నూతన అధ్యక్ష,కార్యదర్శులు మంద యాదగిరి నాంపల్లి భాస్కర్,ఉపాధ్యక్షులు పాశం బాలయ్య,సిల్వర్ రమేషు,బండి మల్లేష్,మంద అండాలు,భువనల్ల పోచయ్య,రామారావు,గోవింద నాయక్,నల్లోలు సుధాకర్,కమిటీ ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది.

# జిల్లాకు విచ్చేసిన ఎలక్షన్ కమిషనర్ ఐ రాణి



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:13
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఐఏఎస్ రిటైర్డ్ శ్రీమతి ఐ రాణి కుముదిని ఇల్లందు సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గా రజితరెడ్డి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 13
రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గా వెన్నం రజిత రెడ్డి నియామక ఆదేశ పత్రం అందుకున్నారు.ఈ నియామకానికి సహకరించిన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , పార్లమెంటు అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తూ, త్వరలోనే అన్ని డివిజన్ కమిటీలను పూర్తి చేసి తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. నగరంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పాత్రికేయుడికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ..



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 13 కరీంనగర్...
అనారోగ్యంతో బాధపడుతున్న సాక్షి రిపోర్టర్ భాస్కర్ ను శనివారం సుభాష్ నగర్ లోని ఆయన ఇంట్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజేందర్ రావు భాస్కర్ కు సూచించారు. రాజేందర్ రావు వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



జనసముద్రం సెప్టెంబర్.13 ఎల్లారెడ్డిపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో వారం రోజుల వ్యవధిలో చనిపోయిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు బొప్పాపూర్ గ్రామపంచాయతీ వాటర్ మెన్ గా గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మారుపాక బాల ఎల్లయ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు మృతుని భార్య లక్ష్మి తండ్రి నరసయ్య తల్లి లక్ష్మి లను. ఓదార్చారు గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల పద్మా రెడ్డి 25 కిలోల బియ్యం, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి 25 బియ్యం వెయ్యి రూపాయలు, తాజా మాజీ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి 50 కేజీల బియ్యం మార్కెట్ డైరెక్టర్ కొంగరి కిష్టారెడ్డి 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది అలాగే నాలుగు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఈరవేణి రమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు భర్త కృష్ణ దుబాయ్ లో ఉండి బ్రతుకుతెరువు కోసం కూలి పని చేసుకుంటున్నారు పిల్లలు లాస్య 8. ప్రణయ్ 6. శశాంక్ 2. ఉండగా వీరి పరిస్థితిని నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారిని చదివిపించే బాధ్యత ప్రభుత్వం పక్షాన తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గుండాటి రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి నాయకులు మెండే శ్రీనివాస్ గంట బుచ్చా గౌడ్ మార్వాక సత్యం బాల పోశయ్య ఇల్లందుల రాజిరెడ్డి ఉన్నారు

# ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ పుట్టినరోజు వేడుకలు



కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 మెట్ పల్లి:
టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి గౌరవ సలహాదారులు దాసం కిషన్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో ఇబ్బందులు తల ఎత్తవద్దు

- అధికారుల్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



జనసముద్రం న్యూస్, కోహెడ సెప్టెంబర్ 13:( కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లాలో పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తల ఎత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారుల్ని ఆదేశించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి సిద్దిపేట కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె హైమావతి అధ్యక్షతన పత్తి కొనుగోలు పై సన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. వచ్చే నెల నుండి వచ్చే ఏడాది మార్చి వరకు సంబంధించి కొనుగోలు ప్రక్రియకి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొనుటకు కలెక్టర్ హైమావతి ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నిర్దేశించిన ధరకు పత్తి కొనుగోలు చెయ్యాలని అధికారులను, పత్తి మిల్లుల ప్రొప్రైటర్స్ లను ఆదేశించారు. అందరూ అధికారులు సమన్వయంతో ముందస్తుగా జిల్లాలోని గ్రామల్లో వరి, పత్తి ఇతరత్రా పంటల భూ విస్తీర్ణం, రైతు వివరాలు ఆయా గ్రామాల్లో సేకరించాలని కోరారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఇట్టి సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ )అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, మార్కెటింగ్ డి ఎం నాగరాజు, సంబంధిత జిల్లా అధికారులు మార్కెట్ కమిటీ కార్యదర్శులు సీసీఐ అధికారులు, పత్తి మిల్లుల ప్రొప్రైటర్స్ పాల్గొనడం జరిగింది.

# అయోధ్య పట్టణాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు.



జనసముద్రం న్యూస్ (ప్రతినిధి హుస్సేన్ )
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్నం ను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి సందర్శించారు అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన తమ కాలనీలో నివాసం ఉంటున్న ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేని విషయాన్ని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు మీకు దగ్గరలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాలు నిమిత్తం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు కార్యక్రమం జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ కమిషనర్ రవీందర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయోధ్య పట్నానికి చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసినందుకు రకరకాల కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన పదిమంది విద్యార్థుల స్మారక స్థూపాన్ని ఏర్పాటు..




జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో 1947 లో భారత స్వాతంత్ర్యం అనంతరం 1948లో వల్లాల గ్రామంలో జాతీయ జెండా ఎగరవేసినందుకు రకరకాల కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన పదిమంది విద్యార్థుల స్మారక స్థూపాన్ని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రివర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి మాజీ పీసీసీ అధ్యక్షులుహనుమంతరావు కలిసి భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ ఇన్చార్జ్ శ్రీ విశ్వనాథన్ శాసనసభ్యులు శ్రీ మందుల సామేల్, శ్రీ వేముల వీరేశం బత్తుల లక్ష్మారెడ్డి శాసనమండలి సభ్యులు శ్రీ శంకర నాయక్ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం భద్రాచలం జిల్లా అబ్జర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పదిమందిని రజాకారులు చంపారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా ఆనాడు అమరులైన కాంగ్రెస్ కార్యకర్తలు పదిమంది ఈ సారకా సూపాన్ని కాంగ్రెస్ అమరవీరులు బిజెపి నాయకులు స్వాతంత్ర పోరాటంలో ఎవరూ లేరు కానీ ఇప్పుడు అధికారంలో ఉన్నారు కానీ ఇప్పుడు అత్యధిక ఎమర్జెన్సీ పరిస్థితి నడుస్తుంది ప్రజాస్వామ్యం లేదు కాబట్టి ప్రజలందరూ ఆనాడు ఆ పదిమంది దేశం కోసం ప్రాణాలు ఇచ్చినట్టు లెక్క ఈనాడు ప్రజా సామ్యం కాపాడడం కోసం త్యాగాలకు పోరాటాలకు సిద్ధం కావాలని ఈనాటి తెలంగాణ ఆనాటి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్రం కోసం రజాకార్లతో పోరాటం చేశారు ఈ నల్లగొండ జిల్లా గడ్డ దేశం కోసం బ్రిటిచర్లపై వ్యతిరేకంగా రజాకార్లకు వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగల ప్రదీప్ సందీప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెదోళ్ళ దేవుడు గరీబొల్ల లీడర్ మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14
పెదోళ్ళ దేవుడు గరీబొల్ల లీడర్ అన్న అంటే నేనున్న అనే ప్రజల ఆపాద్ బంధవుడు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన వేడుకలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పీస్ ఫుల్ గా జరిగేలా చర్యలు తీసుకున్న పోలీసు డిపార్ట్మెంట్ వారికి మైనంపల్లి యువసేన అధ్యక్షుడు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి సిఐ గారితో పాటు పోలీస్ సిబ్బందిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మద్ది అగమయ్య కొలుపుల అనిల్ కుమార్ దారన్ కుమార్ సతీష్ కుమార్ మిశ స్వామి చంటి కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు

# నల్లాల ఓదెలును కలిసిన నాయకులు....



**జన సముద్రం మందమర్రి సెప్టెంబర్ 13** మాజీ ప్రభుత్వ విప్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ను శనివారం మందమర్రి లోగల ఆయన నివాసం లో పలువురు జర్నలిస్టులు, రాజకీయ,కుల సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు.గత కొన్ని నెలలుగా నల్లాల ఓదెలు అనారోగ్య కారణం గా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకొని. క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్,మందమర్రి సీనియర్ నాయకులు ఎం డీ అబ్బాస్ మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యే గా సేవలందించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సాదించుకున్న వ్యక్తి గా ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు.రాజకీయాల్లో పార్టీలకతీతంగా సేవలందించి అజాత శత్రువు గా వెలుగొందార ని ఆయన క్షేమంగా ఉండాలని కోరుతూ ప్రజలు పూజలు నిర్వహించడం పట్ల ఆయనపై ప్రజలకున్న అభిమానం అపార మన్నారు.భవిష్యత్ లో మంచి రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సగర (ఉప్పరి) సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల సదానందం,జిల్లా కుర్మ సంఘం అధ్యక్షులు శ్రీశైలం,మొగుళ్ళపల్లి దామోదర్, రాగిది రాంరెడ్డి, చెనిగారపు జనార్ధన్,విజయ్, గూడూరు వెంకట్రాజం, యాది రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్,ఓ. సాగర్ బాబు,ఎం. డీ,మజార్, తదితరులు.. పాల్గొన్నారు.

# పట్టణ అధ్యక్షుడు బద్దం నాగేందర్ ఆధ్వర్యంలో ఎస్సై గారికి ఘనసన్మానం



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవికుమార్ ఈరోజు హుజూర్నగర్ టౌన్ హాల్లో పట్టణంలో ఐఎన్టిసి అనుబంధం ఫ్రూట్స్ చిరు వ్యాపారస్తులు మరియు పెట్టి వెండర్స్ యూనియన్ సమావేశం ట్రాఫిక్ నియంత్రణ కొరకు అవగాహన సదస్సు ఫ్రూట్స్ చిరు వ్యాపారుల యూనియన్ అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షతన జరిగినది . ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హుజూర్నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి మోహన్ అలాగే మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మెరిగా అశోక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనాల ప్రకారం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఫ్రూట్స్ చిరు వ్యాపారాలు పెట్టి వెండర్స్ వారి వ్యాపారాలు చేసుకోవాలని మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే పోలీస్ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాము అని అన్నారు రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు సమావేశం అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి మోహన్ గారిని మరియు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ గారిని యూనియన్ నాయకులు శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించినారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకుడు చింతకాయల రాము పెట్టి వెండర్స్ యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా గౌని లింగరాజు బి వెంకటేశ్వర్లు షేక్ ఉస్మాన్ లలిత రమణ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని ప్రతిఘటించిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి

- సెక్యులర్ శక్తులను ఒక్కటి చేసిన ఏచూరి
- సిపిఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య,మండల కార్యదర్శి ఎన్ సబిత
- ఘట్ కేసర్ లో ఏచూరికి సీపీఎం ఘన నివాళులు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్ ఘట్ కేసర్:-** గత 11 ఏళ్ల కాలంలో నయా ఫాసిస్ట్ లక్షణాలతో మనువాద బిజెపి సర్కార్ అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరినేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తారని సిపిఎం సీనియర్నాయకులు చింతల యాదయ్య,మండల కార్యదర్శి ఎన్ సబిత లు అన్నారు.శనివారం రోజున ఘట్ కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విప్లవ భావాలవైపు ఆకర్షితుడైన సీతారాం ఏచూరి తుది శ్వాస వరకు నిబద్ధత కలిగిన మార్క్సిస్టుగా దేశంలో కార్మిక వర్గ పక్షపాతిగా నిలిచాడని చెప్పారు. మతోన్మాదులను ప్రతిఘటించి అభ్యుదయ శక్తులను ఒక్కదాటి మీదికి తీసుకొచ్చాడని అన్నారు. 1975లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీని రోడ్డుపై నిలబెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయవద్దంటూ ప్రశ్నించారని చెప్పారు.సిపిఎం అంతర్జాతీయ విభాగానికి నాయకుడుగా అనేక దేశాలలో జరుగుతున్న వర్గ పోరాటాలను కమ్యూనిస్టు పార్టీ విశిష్టతను చాటి చెప్పాడని అన్నారు.ప్రపంచంలో పెట్టుబడి దారి వర్గం సంక్షోభాలను ఎదుర్కొంటున్న సంక్షోభాలను క్షుణ్ణంగా అనేక భాషలలో సరళంగా పేద ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించి చెప్పేవాడని అన్నారు. బిజెపికి, ఆర్ఎస్ఎస్ భావాలకు వ్యతిరేకంగా గత పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించాడని చెప్పారు.దేశంలో పీడిత వర్గానికి ఆయన లేని లోటు తీర్చలేనిది అన్నారు.ఆయన నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని చెప్పారు.ఆయన జీవితాన్ని నేటి విద్యార్థి యువతరం అధ్యయనం చేసి ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాపయ్య,వి శీను,కట్కూరి బిక్షపతి,చిన్న నాయక్,దాసు,పి చంద్రయ్య,కే నాగరాజు,జి బిక్షపతి,పి శంకర్,పి యాకయ్య, కొండల్, బాలరాజు, మహేందర్బి, స్వాతి, లీలా తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే అత్యుత్తమ మార్గం జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

- ప్రశాంతమైన జీవన విధానానికి రాజీమార్గమే అత్యుత్తమ మార్గం అని



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13** మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భార్య భర్తల మధ్య వచ్చే తగాదాల వల్ల ఎన్నో రకాల కేసులు నమోదయితున్నాయని అన్నారు. వరకట్నం కేసు, గృహ హింస కేసు, హిందూ వివాహ చట్టం ప్రకారం కేసు, జీవన భృతి కేసు తదితరాలు నమోదవుతున్నాయని వీటన్నిటికీ భార్యాభర్తల మధ్య సుహృద్భావమే పరిష్కారమని అన్నారు. ఒక కేసులో రాజీ పడినట్లయితే మిగతా అన్ని కేసులు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. పూర్వకాలంలో రోడ్డు ప్రమాదాల కేసులు తక్కువగా నమోదయ్యేవని కానీ, ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాద కేసులు సర్వసాధారణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే కక్షిదారుల విలువైన సమయము మరియు డబ్బు కూడా ఆదా అవుతుందని అన్నారు. కోర్టులలో కేసులు తీర్పు అయినట్లయితే వాటిపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని కానీ, లోక్ అదాలత్ అవార్డుపై అప్పీలు ఉండదని ఇది సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని న్యాయమూర్తి వివరించారు. జాతీయ లోక్ అదాలత్ కు సహకరిస్తున్న న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు తక్కువ సమయంలో అంతిమమైన పరిష్కారం లభిస్తుందని కావున అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడినట్లయితే అంతకుముందు ఆ కేసులో ఏవైనా కోర్టు ఫీజు చెల్లించినట్లయితే దానిని తిరిగి పొందవచ్చు అని ఆమె తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏ. ప్రేమ్ చందర్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్ అర్వపల్లి, న్యాయవాదులు, భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ బ్యాంకులు, కెనరా బ్యాంక్ అధికారులు, భారత్ సంచార్ నిఘం లిమిటెడ్, మరియు ఇతర బ్యాంక్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకొని కలిసి ఉంటున్న భార్యాభర్తలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించి వారికి మొక్కను బహుకరించారు.

# నిధులు మంజూరు చెయ్యండి కార్పొరేటర్ మేకల సునీత



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ జోనల్ కమిషనర్ రవికిరణ్ కలిసి వినతి పత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన జూనియర్ కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ విజయ్ తదితరులున్నారు

# యూనిటీ ఫార్మసి కళాశాలలో హేటిరో డ్రగ్స్ లాబరేటరీ ఆధ్వర్యంలో నియామకాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్ 13) జనసముద్రం న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం చివరి సంవత్సరం ముగిసిన విద్యార్థులకు హేటిరో డ్రగ్స్ లబరేటరీ ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినారు.ఇట్టి ప్రాంగణ నియమకాలలో 12 మంది విద్యార్థిని,విద్యార్థులు ఎంపికైనారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత ప్రాంగణ నియమకాలలో ఎన్నికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను అభినందించినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో సునీత, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, నాగరాజు, అహ్మద్, ప్రియాంక, అమర్నాథ్, పారిజాత, అమూల్య, మహేష్, రవీందర్, కృష్ణ మరియు హేటిరో డ్రగ్స్ లబరేటరీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా లో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులను భూమి పూజ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)** పట్టణ 9వ వార్డులో 1 కోటి 25 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. జగిత్యాల పట్టణంలో మౌలిక వసతులు కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది 1 కోటి 50 లక్షల తో రామాలయం నుండి కెనాల్ వరకు రోడ్డు పురుద్ధరణ చేయటం జరిగింది ధరూర్ క్యాంప్ లో నూతనంగా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ సెంటర్, ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం జరుగుతున్నాయి.

# వల్భాపూర్ గ్రామంలో విద్యుత్ అధిక లోడ్ సమస్య నివారణ చర్యలు.

- నాణ్యమైన విద్యుత్ అందించడమే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లక్ష్యం.



**జనసముద్రం న్యూస్ 13 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో విద్యుత్ అధిక లోడ్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఎల్కతుర్తి ఎఈ సుధాకర్ మాట్లాడుతూ 15 కే.వి గా ఉన్నటువంటి లైన్ను 25 కే.వి గా పెంచడం జరిగిందన్నారు ఇలా పెంచడం వల్ల అధిక లోడ్ సమస్యను అధిగమించి విద్యుత్ వినియోగదారులు అందరు కూడా నాణ్యమైన విద్యుత్ను పొందుతారని ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు 25 కెవి గా మార్చుతున్నామని తెలియజేస్తూ గ్రామంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఎదురైనందుకు గ్రామస్తులందరూ సహకరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎఈ సుధాకర్, లైన్ మేన్ బుచ్చినాయక్, ఎఎల్ఎం సునీల్, ఆన్ మాండ్ చిరంజీవి కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పింగలన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్** బీబీనగర్ మండల కేంద్రంలో పింగలన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్ జన్మదిన వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో పింగలన్న సేవాదళ్ గౌరవాధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,నాయకులు తుమ్మల నరసింహారెడ్డి,పొట్ట నవీన్,పల్లా భాస్కర్ రెడ్డి,తంగళ్ళపల్లి రవి కుమార్,పంజాల ప్రసాద్ గౌడ్,ఎలుగుల నరేందర్,బింగి చంద్రశేఖర్,కాసుల అజయ్ గౌడ్,మల్లారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి కొమ్ము శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13** తుమ్మలపల్లి, పోల్కంపల్లి, రంగాపూర్, మరియు కొనాపూర్లి గ్రామాలలో బిసి నాయకులు మరియు బీసీ సంఘాలతో సమావేశమై. సెప్టెంబర్ 20 తారీకు వైవి ఫంక్షన్ హాల్ లో జరిగే బీసీ హక్కుల శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. వంగూరు మాజీ వైస్ ఎంపీపీ సురేష్ యాదవ్ గారు మాట్లాడుతూ చట్ట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎలక్షన్లు నిర్వహించాలని కోరడం జరిగింది. కిష్టం పల్లి మాజీ సర్పంచ్ పుల్లయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ కాంట్రాక్టు లలో బీసీలకు 42 శాతం వట ప్రభుత్వం జీవో ద్వారా ఇవ్వొచ్చుగానీ ముఖ్యమంత్రి గారికి ఇచ్చే ఇష్టం లేదు అని విమర్శించారు. రజక సంఘం నాయకులు కృష్ణయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్ లలో ముఖ్యమంత్రి గారి విచక్షణతో ఎవరికి ఇవ్వాలి అనుకుంటే వారికి చైర్మన్ ఇవ్వొచ్చు కానీ ముఖ్యమంత్రి గారికి బీసీలు ఆర్థికంగా ఎదగడం ఇష్టం లేదు బీసీ నాయకుడు సాయిబాబు గారు మాట్లాడుతూ ఎంబీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించార

# సూరత్ లో డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు ఘన సన్మానం.........

● ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు జనరల్ బోగీలు సాధించిన ఘనతకు ప్రశంసలు.

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 13**



మహబూబబాద్ జిల్లా ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు జనరల్ బోగీల డిమాండ్ తో దేశవ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టి, 12 రాష్ట్రాలు ప్రత్యక్షంగా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసి, 40 లక్షల ఉత్తరాలను రాయించి, ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు భోగీలుసాధించిన ఉద్యమకారుడు, సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సూరత్ లోని లింభాయత్ ప్రాంతంలోని మార్కండేశ్వర మహాదేవ్ మందిరంలో పద్మశాలి కుల బాంధవులు శనివారం నాడు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిత్య సమాజ సేవకుడు డాక్టర్ అశోక్ రైల్వే బోగిలను సాధించడమే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలలో గత 20 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణ పై ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడడం గొప్ప కార్యమని, అంతేకాకుండా కరోనా మహమ్మారి విజృంభించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలు బైక్ యాత్ర చేస్తూ 189 రోజులపాటు, 18,600 కిలోమీటర్లు గ్రామ గ్రామాన తిరుగుతూ సుమారు ఎనిమిది లక్షల మందికి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేయడం పద్మశాలి బిడ్డగా సూరత్ ప్రజలు గర్విస్తున్నారని తెలిపారు. గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే సోమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జనరల్ బాడీ మెంబర్లు, సూరత్ మార్కండేయ జనరల్ సమాజ ఉప కమిటీలు, బ్రాంచ్ సమాజాల ప్రతినిధులు దాసరి శ్రీనివాస్, గోనె రమేష్, రాపోలు బుచ్చి రాములు, ఎలిగేటి నగేష్, మచ్చ వీరన్న, తుమ్మ రమేష్, జక్కాని నరసయ్య, దుస్స ఉపేందర్ చలమల నరేందర్, దుస్సా ఉపేందర్, గౌరీ యతి రాజయ్య, తోట బుచ్చయ్య, ఆడెపు హరిప్రసాద్ లతోపాటు, అహ్మదాబాద్ నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సీనియర్ బిజెపి నాయకులు కొండ ఆర్తి రాజేష్ లు పాల్గొని డాక్టర్ అశోక్ సేవలను కొనియాడారు.

# బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకులంలో మెనూ ప్రకారం భోజనం అందించాలి.

● ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బసు

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**



మహబూబబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ వినతి పత్రం అందజేత మెనూ ప్రకారం భోజనం పెట్టని ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి: ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ మహబూబాబాద్ జిల్లాలోని గురుకులాల పట్ల అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపాటు మహబూబాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు మేను ప్రకారం భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గురుకులంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.. విద్యార్థులకు ఉండే మరుగుదొడ్లు నిరంతరం అపరిశుభ్రంగా ఉంటూ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని వాపోయారు.. కొత్త మేను వచ్చిన, దాని ప్రకారం విద్యార్థులకు గురుకులంలో భోజనం మరియు టిఫిన్లు అందడం లేదని మండిప

# పెన్షనర్ల సంక్షేమానికి కృషి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



పెన్షనర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సంఘ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్చము అందించి పరిచయమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెన్షనర్ల పిలుపు పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని, సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ ను,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో మా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అన్ని సంఘాల కంటే ముందున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శులు దిండిగాలవిఠల్, కట్ట గంగాధర్ ,ఎం.డి.ఇక్బాల్, జాఫర్, ఉప్పుగళ్ల మురళీధర్,యాకూబ్ హుస్సేన్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోక్ అదాలత్

● సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**



మెట్ పల్లి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏసీబీ మెట్పల్లి కోరుట్ల తండ్రియల్ బ్రాంచ్ బ్యాంకులలో ఋణ గ్రహీతలు 12 మంది కొంతకాలంగా బకాయిలు చెల్లించకపోవడంతో నోటీసులు కోర్టు ద్వారా ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రుణ గ్రహీతలు బ్యాంకు అధికారులతో సెటిల్మెంట్ జరిగింది ఈ సెటిల్మెంట్లు భాగంగా 11 లక్షల పదివేల 135 గాను 3 లక్షల 86 వేల 250 రూపాయలు సెటిల్మెంట్ జరిగింది లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులకు అడ్వకేట్ గడ్డం శంకర్ రెడ్డి జిల్లా వెంకటేశ్వర్లు గార్ల ద్వారా రుణ గ్రహీతలు సెటిల్మెంట్ బకాయిలు చెల్లించడం జరిగింది అనంతరం లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జడ్జి నాగేశ్వరరావు బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ బడుగు బలహీన వారికి బ్యాంకు రుణాలు ఇచ్చి అండగా నిలబడాలని వారితో హుందాగా ప్రవర్తించి మంచి సర్వీస్ ఇవ్వాలని మొండి బకాయిలు లో లోక్ అదాలత్ ద్వారా ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకొని బ్యాంకులో తమ మొండిబకాయలు తగ్గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు శ్రీనివాస్ సందీప్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మెగా జాతీయ లోక్ అదాలత్

**జనసముద్రంన్యూస్ మధిర**



మధిర కోర్టు ప్రాంగణం ఈ రోజు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరం అయ్యాయని మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి ఎన్. ప్రశాంతి గారు తెలియజేసారు. ఇందులో భాగం గా 2 బెంచీలు ఏర్పటు చేయబడ్డాయి. లోక్ అదాలత్ లో బాగం గా మామా కోడలైన లంక రాధా మరియు లంక వెంకటేశ్వర్లు మద్య భూ తగాధ ని పరిష్కరించి అవార్డు కాపీ అందజేయడం జరిగింది. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కేసులు పరిష్కరించబడ్డాయి కార్యక్రమం లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వేముల దీప్తి గారు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జున్ను భద్రయ్య గారు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అబ్రహం గారు, బార్ ప్రెసిడెంట్ బి పుల్లారావు, మధిర టౌన్ ,రూరల్, ఎర్రుపాలెం ఎస్సైలు పాల్గొన్నారు. సీనియర్ జడ్జి యన్ .ప్రశాంతి మాట్లాడుతూ కక్షీదారులు తమ సమయాన్ని, ధనాన్ని వృధా చేసుకోకుండా రాజీపడదగినటువంటి కేసులు రాజీ పడాలని రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి జరుగుతుందన్నారు.కేసులు రాజీ పడదగినట్లయితే ఎప్పుడైనా కొట్టివేయడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో సుమారుగా 400 (సివిల్, క్రిమినల్, డ్రంకు అండ్ డ్రైవ్, యాక్సిడెంట్, లోన్, ఆస్తి తగాదాలు, తదితర కేసులు ) కొట్టివేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ అడ్వకేట్స్ కక్షిదారులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పారా లీగల్స్ కన్నెపోగు వెంకటేశ్వర్లు (కెవిఆర్), వెంకట్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14**




కూకట్పల్లి బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు మాధవరం కృష్ణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని శనివారం నాడు ఆయన అన్నారు .ఎంతో మంది నిరుపేదలు క్యాన్సర్, గుండె, రక్త పరీక్షలు మొదలగు వంటి వైద్య పరీక్షల నిమిత్తం ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పై లైన్స్ క్లబ్ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు.. మాజీ కార్పొరేటర్ బాబురావు.. లైన్స్ క్లబ్ మెంబర్లు గంప నాగేశ్వరరావు, చంద్రశేఖర్ ,చంద్రమోహన్, రమేష్. బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హలో దివ్యాంగులు.. చలో కోహెడ..

● పింఛన్లపై ఉద్యమించనున్న దివ్యాంగులు

**జనసముద్రం న్యూస్, కోహెడ సెప్టెంబర్ 13: ( కోహెడ ప్రసాదరావు)**



హలో దివ్యాంగులు.. చలో కోహెడ.. అన్న నినాదంతో ఉద్యమించేందుకు మండలంలోని దివ్యాంగులు ఉత్యక్తులగుతున్నారు. ఈ మేరకు శనివారం కోహెడ ,శనిగరం గ్రామాల్లోని దివ్యాంగులను సమీకరించి సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రభుత్వమిచ్చిన హామీ మేరకు తమకు వస్తున్న నాలుగు వేల పెన్షన్ను 6000 కు పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్న ప్రభుత్వం మౌనంగా ఉందని నిరసిస్తూ ఈ నెల 15న తహసిల్దార్ కార్యాలయం ముట్టడికి నిర్ణయించినట్లు వి పి హెచ్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ చిట్టేల సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 15న ఉదయం 10 గంటలకు కోహెడ తాసిల్దార్ కార్యాలయం దిగ్బంధం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి అన్ని రకాల పింఛన్ దారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు 4000 నుండి 6000 చేత పెంచల్దారులందరికీ 2000 నుండి 4000 చేస్తామని ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ మాట ఎత్తడం లేదని 2007లో పెన్షన్ దారుల కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ మరొకసారి పెన్షన్ పెంపు కోసం పోరాటం చేస్తున్నారని, అందరూ అధిక సంఖ్యలో కోహెడ తహసిల్దార్ కార్యాలయం దిగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దుమ్మాల వేణుగోపాల్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద మల్లేష్ కో కన్వీనర్ లింగంపల్లి సత్తన్న, నాయకులు అక్కర వేణి రాములు, చిట్యాల సంపత్ బైరి కనకయ్య పవన్ శ్రీనివాస్, మహేశ్వరి, అంతవ్వ ,కొమరవ్వ, బుచ్చయ్య, ఆనంద్, దుర్గయ్య పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలి

● మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: –**




రైతు రుణమాఫీ నిధులు విడుదల చేయాలని గత నాలుగు రోజులుగా ఘట్కేసర్ రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న దీక్షకు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై రైతులకు సంఘీభావం తెలిపారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.రైతులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం దీక్ష స్థలంలో టెంట్ వేసుకుంటే పోలీసులు టెంట్ తీసివేయడం,మైకులు తీసివేయడం ఒక విధంగా రైతుల మీద జులుం ప్రదర్శించడమే అని ఆయన అన్నారు.ఎద్దు ఏడ్చిన చోట,రైతు ఏడ్చిన చోట ఎవరు కూడా బాగుపడరని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల కార్యకర్తలు,నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల సెప్టెంబర్ 12 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాప భీతి కాదు - పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు ఎమ్మెల్యే లు అబద్దాలు ఆడుతున్నారు. కేటీఆర్ ఎమ్మెల్యేల చోరి అంటూ %ఇ% లో పెట్టిన పోస్ట్ పై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. రాజ్యంగం పట్టుకొని ప్రజాస్వామ్యం అంటూ రాహుల్ గాంధీ దేశంలో తిరగడం కాదు.. తెలంగాణ లో తిరగలి. రాజీవ్ గాంధీ ఆకాంక్షలకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తుంటే సోనియా, రాహుల్ మౌనం వహించడం దుర్మార్గం. గాంధీలా పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉంది. అభివృద్ధి ముసుగులో ఫిరయింపులకు దారి తెరిచారు,నమ్మి ఓట్లేసిన ప్రజలను వంచించి, నమ్మిన పార్టీని, నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచారు. అనర్హత నీడలో అంతులేని భయంతో అబద్దలతో ఫిరాయింపు ఎమ్మెల్యే లు కాలం గడుపుతున్నారు. నిజం ఎప్పటికి దాగదు.. ఎన్నటికో ఒకనాడు పాపం పండక మానదు. పదవి గండం రాగానే బీఆరెస్ లో ఉన్నామని బుకయిస్తున్నారు. పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమేంటో, ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. ఫిరాయింపు ఎమ్మెల్యే ల విషయంలో స్పీకర్ తన



నైతికత చిత్త శుద్ధిని కాపాడుకోవాలి. స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ మారి, తాము పార్టీ మారలేదు, అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాం అని మాట్లాడ్డం విడ్డురం. అన్ని నియోజకవర్గం లను ఒకేలా చూడడం ప్రభుత్వం బాధ్యత. ఆ మాత్రం అయినా అటు ప్రభుత్వం కు,ఇటు పార్టీ ఎమ్మెల్యే లకు తెలియకపోవడం విచారకరం.అభివృద్ధి నిరంతర ప్రక్రియ.. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చెయ్యాల్సిందే.. అలాంటప్పుడు పార్టీ మారడం వెనుక దురుద్దేశం తప్ప, అభివృద్ధి ఆలోచన ఎక్కడ ఉంది? అర్ధరాత్రి దొంగల్లా పార్టీ మారి నేను పార్టీ మారలేదని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాని బుకయించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు. స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారాని, స్థానిక కాంగ్రెస్ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. దేశం మొత్తం ఫిరయింపు ఎమ్మెల్యే ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసింది అయినా దేవుని కండువా, మూడు రంగుల జెండా అని మాట్లాడ్డం సిగ్గు చేటు. కరీంనగర్ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి



లోకల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని నీలాదీస్తే నేను కాంగ్రెస్ లోనే ఉన్న మాట్లాడాడు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటామన్నాడు. ఇంకా కూడా అతను ప్రభుత్వం తో పనిచేస్తున్న అని బుకయిస్తున్నాడు. రాజ్యాంగం పై దేశ అత్యున్నత న్యాయస్థానం పై పూర్తిగా విశ్వాసం ఉంది. న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నాం ప్రజ క్షేత్రంలో ఫిరయింపు ఎమ్మెల్యే లకు గుణపాఠం తప్పదు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ అర్బన్ మరియు రాయికల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు సాగి సత్యం రావు ఐయిల్నేని వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ ప్రసాద్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్లా రాజన్న గంగారం లక్ష్మణ్ రావు %ఎతీం% నాయకులు నక్క గంగాధర్ కిషోర్ అనంతుల గంగారెడ్డి అనురాధ సాగర్ రావు హరీష్ సన్నిత్ రావు గాజుల శ్రీనివాస్ జూనెద్ గంగిపిల్లి వేణు మాధవ్ ప్రణయ్ భగవాన్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ ఫిట్నెస్ స్టూడియోని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14**

కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలోనీ గుడ్ విల్ హొటల్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , జగద్గిరిగుట్ట సీఐ శ్రీ నరసింహ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా సి ఏ సి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియో ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, బెల్ ఫిట్నెస్ స్టూడియా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరం అన్నారు ఇంత చక్కటి విశాలమైన ప్రదేశంలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్ తో చాలా చక్కగా ఫిట్నెస్ స్టూడియోను ఏర్పాటు చేశారని ప్రతి మనిషి కూడా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటాడన్నారు. క్రమశిక్షణ ఆరోగ్యం ఉన్న మనిషి సూపర్ సక్సెస్ అవుతాడు అనడంలో ఏలాంటి సందేహం లేదని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఫిట్నెస్ స్టూడియో యజమాని



ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ 3000 స్క్వేర్ ఫీట్లలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్తో ఫిట్నెస్ స్టూడియో ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ మా ఫిట్నెస్ స్టూడియోను సందర్శించవలసిందిగా కోరుతూ ప్రారంభ ఆఫర్లు ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలోనీ గుడ్ విల్ హొటల్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియో ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, బెల్ ఫిట్నెస్ స్టూడియా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరం అన్నారు ఇంత చక్కటి విశాలమైన ప్రదేశంలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్ తో చాలా చక్కగా ఫిట్నెస్ స్టూడియోను ఏర్పాటు చేశారని ప్రతి మనిషి కూడా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటాడన్నారు. క్రమశిక్షణ ఆరోగ్యం ఉన్న మనిషి సూపర్ సక్సెస్ అవుతాడు అనడంలో ఏలాంటి సందేహం లేదని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ 3000 స్క్వేర్ ఫీట్లలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్తో ఫిట్నెస్ స్టూడియో ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ మా ఫిట్నెస్ స్టూడియోను సందర్శించవలసిందిగా కోరుతూ ప్రారంభ ఆఫర్లు ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
32

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు రిమాండ్

**మేడ్చల్ మల్కాజ్ జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఘట్కేసర్ బాలస్వామి తెలిపారు.ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 9న ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అంకుషాపూర్ చెందిన అర్ధ కాంతమ్మ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తుండగా గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలో నుంచి నాలుగు తులాల పుస్తెలతాడు అపహరించారు.బాధితుల ఫిర్యాదు మేరకు మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి ఆధ్వర్యంలో ఘట్కేసర్ సిఐ ఎం బాలస్వామి,డి ఐ శ్రీనివాస్ క్రైమ్ టీం బృందాలుగా ఏర్పడి 48 గంటలోనే దొంగలను పట్టుకున్నామని తెలిపారు.12 న ఘనపూర్ సమీపంలో మళ్లీ దొంగతనానికి వచ్చిన నిందితులను సర్వీస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.నిందితుల వివరాలు జనగామ జిల్లా,లింగాలఘణపురంకు చెందిన కేవిడి గణేష్ (22),అన్నోజిగూడలో ఉంటూ దివ్య నగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 4 ఇయర్



చదువుతున్నాడు.పార్ట్ టైం లో రాపిడో వాహనం నడుపుతాడు. జనగామ జిల్లా,లింగాలఘణపుర్ మండలం, నేరుట్ల గ్రామానికి చెందిన రాగుల లక్ష్మణ్ (22) కూలి పని చేసుకుంటాడు. వీరిద్దరూ చిన్నప్పటినుంచి స్నేహితులు.లోన్ ఆప్ లకు బెట్టింగులకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం దొంగతనాలను ఎంచుకున్నారు. చైన్ స్నాచింగ్ ఎలా చేయాలో యూట్యూబ్ లో వీడియోలు చూసి దొంగతనానికి పాల్పడ్డారు.అందులో భాగంగానే ఈనెల తొమ్మిదిన అంశాపూర్ లో కాంతమ్మ మెడలో నుంచి పుస్తెలతాడు లాక్కెళ్ళారు.పుస్తెలతాడును జనగామలోని ముత్తూట్ ఫైనాన్స్ లో తనకా పెట్టి రెండు లక్షల,25 రూపాయలను తీసుకున్నారు. ఇద్దరు డబ్బులు పంచుకోగా,గణేష్ ఐఫోన్ కొనుగోలు చేసాడు.దొంగతనానికి వాడిన బైక్,ఐఫోన్,ముతూట్ కార్పొరేషన్ రిసిప్ట్ లను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

**● నేటి నుండి తొమ్మిది రోజుల పాటు సంబరాలు**

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 13: (కోహెడ ప్రసాదరావు)**



తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టే బొడ్డెమ్మ పండుగ వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో శనివారం గ్రామ గ్రామాన బొడ్డెమ్మలను పేర్చి లయబద్ధంగా బతకమ్మ పాటలను బొడ్డెమ్మ పేరును జోడిస్తూ మహిళలు ఆనందోత్సవాల మధ్య జరపకున్నారు. బతకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను గ్రామీణులు భావిస్తారు. ఎర్రమన్ను, చెరువు మన్ను తో ఐదు సోపానాలుగా ఒక చెక్క పీట పైన వేసి జాజుతో అలంకరించే ముగ్గులు పువ్వులతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాల్లోని పలువురు మహిళలు ఈ బొడ్డెమ్మలను పేర్చి ప్రధానవీధుల కోడళ్ళ ముందు ఉంచి బాలికలతో పాటు పెద్దవాళ్లు కూడా వలయాకారంగా తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతకమ్మ పాటలతో బొడ్డెమ్మ పేర్చి జోడిస్తూ శ్రావ్యంగా ఆటపాటలతో గడిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళ ఆటపాటలతో గడిపి తిరిగి ఇంట్లో భద్రపరుస్తారు. ఆ మర్నాడు జాజు లేదా ఎర్రమన్నుతో అలికి ముగ్గులు పెట్టి పూలతో అలంకరించి తిరిగి ఆటపాటలతో గడిపి తొమ్మిది రోజుల అనంతరం మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి, ఈ బొడ్డెమ్మను చెరువులో నిమజ్జనం చేసి సాగనంపుతారు. మండలంలోని కోహెడ, ధర్మసాగర్ పల్లి, కూరేళ్ల, తీగలకుంటపల్లి, వరి కోల్ ,తంగళ్ళపల్లి, శనిగరం ,శ్రీరాములపల్లి తదితర గ్రామాల్లో బొడ్డెమ్మ పండుగ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

# జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం అయ్యాయి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలు 1.కొత్తగూడెం సివిల్ కేసులు32 24మోటార్ వాహన ప్రమాద కేసులలో కోటి 32 లక్షల 85 వేల రూపాయలకు పరిష్కారం అయింది క్రిమినల్ కేసులు2023 పిఎల్ సి కేసులు బ్యాంకు కేసులు278 మొత్తం పరిష్కారమైన కేసులు2333 ఇల్లందు సివిల్ కేసుల12 క్రిమినల్ కేసులు363 పిఎల్ సి కేసులు132 మొత్తం పరిష్కారమైన కేసులు 507 భద్రాచలం క్రిమినల్ కేసులు 1106 పిఎల్ సి కేసులు74 మొత్తం పరిష్కారమైన కేసులు 1180 మణుగూరు క్రిమినల్ కేసులు 489 పిఎల్ సి కేసులు67 మొత్తం పరిష్కారమైన కేసులు556

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు నలభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు జాగ్రత్త !ఆదమరిస్తే అంతే

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, సెప్టెంబర్ 13, మెదక్ జిల్లా**



రైతులకు పొలాలకు సాగునీటి కోసం గవ్వలపల్లి, రామయంపేట ప్రధాన రహదారిపై సంగాయపల్లి సమీపంలో రోడ్డు తవ్వి పైప్ లైన్ వేశారు. ప్రతిరోజు ఈ రహదారిపై వందల సంఖ్యలో వాహనదారులు వెళ్తుంటారు. పైపైనే గుంతను పూడ్చి చేతులు దులుపుకున్నారు. కాని నిత్యం ఆటోలు ద్విచక్రవాహనాలు మరియు లారీలు తిరగడంతో గుంతలు పెద్దవిగా అయ్యాయి ప్రతిరోజు ప్రయాణం కొనసాగించేవారు మరియు వివిధ కంపెనీలలో పని చేసే కార్మికులు ప్రైవేటు ఉద్యోగులు రాత్రింబవలు ఈ రోడ్డుపై రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు ఈ గుంత దగ్గర్లోనే మూలమలుపు ఉండడంతో వాహనదారులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.అధికారులు స్పందించి ఈ గుంతను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణం హుస్సేనాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు,32 వ వార్డు కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి తండ్రి గోమారి ఆది రెడ్డి మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి,నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,

ఆగిరిపల్లి, సెప్టెంబర్ 13(జనసముద్రం న్యూస్)

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 52 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.25 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నిలవడం ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గడచిన కొద్ది నెలల్లోనే అనేక మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాం. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవ్వరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.
అలాగే, అకస్మాత్తుగా ఎదురయ్యే అనారోగ్యం,




ప్రమాదాలు, కుటుంబ సమస్యలు వంటి సందర్భాల్లో సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని, ప్రజలు నేరుగా తమ సమస్యలు అధికారుల ద్వారా లేదా ప్రజాప్రతినిధుల ద్వారా తీసుకురావాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రులను అభినందించారు. చెక్కులు అందుకున్న బాధితులు ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి సహాయం మాకు కొత్త జీవం ఇచ్చింది. ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల పక్షానే ఉందని మాకు నమ్మకం కలిగింది, అని అన్నారు.
ప్రజల సమస్యల పరిష్కారమే తమ ముఖ్య ఉద్దేశమని, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని మంత్రివర్యులు స్పష్టం చేశారు.

# గర్భవతులను ఆడ, మగ తేల్చే స్కానింగ్ నిర్ధారణ కేంద్రాలను ప్రోత్సహించి పంపవద్దు.

**-అత్యవసర పరిస్థితులలోనే ఇంజక్షన్,లు సెలోన్లు వాడాలి**
**-కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలి.**
**-గర్భవతులకు వైద్య సేవలు అందించవద్దు.**
**-ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులతో సర్వసభ్య సమావేశం.**
**-వైద్యులు అర్హత సర్టిఫికెట్ నకలు కాపీలను వైద్యాధికారికి సమర్పించాలి.**
**-సమావేశంలో చర్చించిన అంశాలను విస్మరిస్తే చర్యలు తప్పవు.**

కుందుర్పి, సెప్టెంబర్,13,జన సముద్రం న్యూస్:

గర్భవతులను ఆడ మగ తేల్చే స్కానింగ్ నిర్ధారణ కేంద్రాలను ఆర్ఎంపీ డాక్టర్లు పి.ఎం.పి డాక్టర్లు ప్రోత్సహించి పంపవద్దని , కుందుర్పి మండల వైద్యాధికారి తరుణ్ సాయి సూచించారు.అనారోగ్య సమస్యలతో పెద్దలు, చిన్నరులు బాధపడుతూ ప్రథమ చికిత్స కేంద్రాలకు చికిత్స కు వస్తున్న వారికి ఇంజక్షన్లు, సెలూన్ బాటల్లు వాడకం ఇక తగ్గించాలని, తద్వారా అత్యవసర పరిస్థితులలోని వాటిని వాడాలని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులకు మండల వైద్యాధికారి తెలిపారు. శనివారం మండల



కేంద్రం కుందుర్పిలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని ఆర్ఎంపీ డాక్టర్లు ,పి.ఎం.పి వైద్యులకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు .
ఈ సమావేశం మండల వైద్యాధికారి అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో తొలత వైద్యులచే మండల వైద్యాధికారి పలు అంశాల పట్ల నిశితంగా చర్చించారు. ఈ అంశాలు అమలుపట్ల ఎవరైనా విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.
అధిక మోతాదులో యాంటీ బయోటిక్స్ మందులను చికిత్సకు వచ్చిన వారికి డాక్టర్లు వాడవద్దని తెలిపారు. గర్భవతులకు ఎలాంటి వైద్య సేవలుఅందించరాదని,గర్భస్రావాలనుప్రోత్సహించం -దని చెప్పారు. జ్వరం కేసులను అధిక మోతాదు మందులు ఇవ్వకూడదని పేర్కొన్నారు.
ఈ క్రమంలోనే రెండవ రోజు ఉన్నత వైద్యశాలకు బదిలీ చేయాలని అన్నారు. ప్రథమ చికిత్స కేంద్రం నందు బయోటిక్ వేస్టేజ్ లును గ్రామానికి దూరంగా వేసి కాల్చివేయాలన్నారు. ఆడ, మగ అని తేల్చే నిర్ధారణ కేంద్రాలకు స్కానింగ్ గర్భవతులను ప్రోత్సహించి, పంపరాదని సూచించారు. నియోనాటల్, బరిన్ వైద్య సేవలు అందించ రాదన్నారు. ఆర్ఎంపి, పి.ఎం.పి, అర్హత కలిగిన సర్టిఫికెట్లను జిల్లా అధికారులను నుండి ప్రభుత్వం పొంది వారి క్లినిక్లలో డిస్ప్లే చేయాలని కోరారు. చిన్నపిల్లలకు నియోనార్థల్, నోబిలైసర్ , యాంటీ బయాటిక్స్ ను ఇవ్వరాదన్నారు. తద్వారా మీరు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఆర్.ఎం.పి, వైద్యులు , పి,ఎం,పీ, వైద్యులు పాల్గొన్నారు.

# 48 వ వార్డులో నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసిన గంకల కవిత అప్పారావ్ యాదవ్



**- పల్నాటి కాలనీలో నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చిన గంకల**
**- కొండవాలు ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా చేయనున్న గంకల కవిత అప్పారావు యాదవ్**

జనసముద్రం న్యూస్,కంచర పాలెం,విశాఖపట్నం, సెప్టెంబర్ 13

జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ దీపాలు, విద్యుత్ లైన్ల కష్టాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు 48 వ వార్డు పల్నాటి కాలనీలో శనివారం నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పల్నాటికాలనీలో విద్యుత్ తీగలు వేలబడుతున్నట్లు, కొన్ని ఇండ్లకు నూతన విద్యుత్ లైన్లు దగ్గరలో లేక ఇబ్బందులు పడుతున్నట్లు గంకల కవితా అప్పారావు యాదవ్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై గంకల కవిత అప్పారావు యాదవ్ పలుమార్లు జీవీఎంసీ మేయర్,జీవీఎంసీ కమిషనర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులకు వినతి అందజేశారు.
ఈ వినతి మేరకు శనివారం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో గంకల కవిత అప్పారావు యాదవ్ పర్యటన చేసి పల్నాటి కాలనీలో నూతన విద్యుత్ లైన్లు, నూతన విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పల్నాటి కాలనీలో నూతన విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు అందించారని, ఫిర్యాదు మేరకు అధికారులతో సంప్రదించి ఈరోజు నూతన విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండ ప్రాంతం ప్రజలకు విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ దీపాల కష్టాలు లేకుండా చేస్తామని,కొండ ప్రాంతంలో అన్ని చోట్ల విద్యుత్ ప్రజలకు అందేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి నూతన విద్యుత్ తీగలు ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి వార్డు ప్రజల తరపున గంకల కవిత అప్పారావు యాదవ్ అభినందనలు తెలిపారు.
ప్రజల ఫిర్యాదు మేరకు పల్నాటి కాలనీలో నూతన విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన గంటల కవితా అప్పారావు యాదవ్ కు పల్నాటి కాలనీ ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సుమారు రూ:24.49.511లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

**- నిరుపేదల మెరుగైన వైద్యానికి చేయూత ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**
**- రాష్ట్ర ప్రజలకు సుమారు .5కోట్ల మందికి ఎన్. టి. ఆర్.వైద్యసేవలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం**

నూజివీడు,సెప్టెంబరు:13( జనసముద్రం న్యూస్)

పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని,రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు ఎన్.టి.ఆర్వైద్యసేవద్వారాఆరోగ్యసేవలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అని మంత్రి తెలిపారు.
అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.
నూజివీడునియోజకవర్గంలో చాట్రాయి మండలంలో 17మంది కుటుంబాలకు గానుసుమారు, రూ,6.99.041లక్షలు,ఆగిరిపల్లి మండలంలో 6గురికుటుంబాలకురూ,1.95.152లక్షల,ముసునూరుమండలంలో7గురికుటుంబాలకురూ,3.15.132 లక్షల,నూజివీడు మండలంలో 6గురి కుటుంబాలకు గాను,రూ,3.97.473లక్షల నూజివీడు పట్టణానికి చెంద



# వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ గవర్నర్ గా ఏకగ్రీ వముగా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు గారిని ఎన్నుగోవడం జరిగినది.

రాజంపేట నియోజకవర్గం
సెప్టెంబర్ 13 జన సముద్రం న్యూస్.

లితిరుపతి లో వాకర్స్ ఇంటర్నేషనల్ Dist.302 కాబినెట్ సమావేశం జరిగినది.శరత్ కుమార్ రాజు,వైస్ ప్రెసిడెంట్ (2024)గారి ఆధ్వర్యం లో సమావేశం జరిగినది.
రోజువారి నడక,45నిముషాములు నడుచుట వలన బీపీ,షుగర్,కోలేస్ట్రాల్తగ్గి ఆరోగ్యముగా ఉండడానికి నడక సహకరిస్తుందని తెలిపారు.
వాకర్స్ ఇంటర్నేషనల్ నందు డిస్ట్రిక్ట్ గవర్నర్స్ ,రీజినల్ కాన్సిలర్స్,ఏరియా వైస్ ప్రెసిడెంట్స్,చైర్ పర్సన్స్ పదవులు అదిరో హించుటకు ఏరియా వైస్ సెలెక్ట్ చేయడం కోసం సమావేశం పెట్టికున్నారు,



Dist 302.గవర్నర్ గా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు గారిని ఎన్ను కోవడం జరిగినది.
ఈ సమావేశం లో ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవిరాజు, dist గవర్నర్ మాధవనాయుడు,పాస్ట్ వైస్ ప్రెసిడెంట్స్ కోనేటి రవిరాజు,శరత్ కుమార్ రాజు,వేళూరువినాయగం,మనోహర్,పాండ్యన్,రమేష్ పుత్తూరు నుండి మునికృష్ణ,రామ్మోహన్ వర్మ వాకర్స్ సభ్యులు శంకర్ రాజు,సురేష్ రాజు,పాల్గొని చేజర్ల వారికి అభినందనలు తెలియ జేశారు.

# మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సం వేడుకలు





గన్నవరం, సెప్టెంబర్ 13 ( జనసముద్రం న్యూస్ )

కృష్ణా జిల్లా ప్రతినిధి సాయి బాబు, గన్నవరం మండలం, గన్నవరం గ్రామం లో స్థానిక నవోదయ / విశ్వభారతి స్కూల్ ప్రాంగణంలో ఘనముగా జరిగాయి. కొల్లి సత్య జగదీశ్వరరావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొల్లనపల్లి, దొప్పల జానేషు, కృష్ణా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టీచర్ ఎంపీపీ స్కూల్ వెదురుపావులూరు, రేమల్లి రత్నకుమారి సెకండరీ గ్రేడ్ కృష్ణాజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మోడల్ ఎంపీపీ ఎస్ దావాజీ గూడెం డొక్కు రాజరాజేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ జడ్పీ హైస్కూల్ వేలేరు, టి శుభలక్ష్మి స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల గన్నవరం, గొట్టం వెంకట రవిబాబు స్కూల్ అసిస్టెంట్ బయాలజీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గన్నవరం, డి రాజరత్నం సెకండ్ గ్రేడ్ టీచర్ ఎంపీపీ స్కూల్ సీతారాంపురం ఆఫ్ అంపాపురం, దొడ్డ కుమార్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు జడ్పీ హైస్కూల్ దావాజీ గూడెం, చక్రవర్తుల రాధ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జడ్పీ హైస్కూల్ వీరపనేనిగూడెం, కెవి పద్మావతి సెకండరీ టీచర్ ఎంపిపిఎస్ చింతలపేట గన్నవరం వారికి ఘన సన్మానము చేశారు .
ఈ కార్యక్రమము లో మానవతా చైర్మెన్ మదుపల్లి బాలకృష్ణ మూర్తి కన్వీనర్ కర్రా వర ప్రసాద్ అధ్యక్షులు శ్రీ వీసం ప్రసాదరావు సెక్రటరీ వి వి కృష్ణ మోహన్ కోశాధికారి పొట్లూరిరామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ పువ్వుల ఆదినారాయణ సంయుక్త కార్యదర్శి వల్లమూడి వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారులు గన్నే వెంకట్రావు, ముక్కామల సుబ్బారావు మానవత విద్య ఎగ్జిక్యూటివ్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ లాల్ సభ్యులు N CH రఘు కుమార్ పాల్గొన్నారు.

# తోటపల్లి గ్రామానికి మంత్రి కొలుసు పార్ధసారథి పలు హామీలు



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 13,( జనసముద్రంన్యూస్)

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో వెలసి భక్తులపూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థానానికి మరియు తోటపల్లి పిఎసిఎస్ కు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు గౌరవపూర్వకంగా మంత్రిని కలవడం జరిగింది, ఈ సందర్భంగా దేవస్థానం మరియు పి ఎ సి స్ సమస్యలను మంత్రి కి వివరించచారు, బాలరావమ్మ తల్లి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని, మరియు పి ఎ సి ఎస్ కు రసాయనిక ఎరువులు దిగుమతి చేసుకొనుటకు గోడౌన్ ను నిర్మాణాన్ని త్వరలో శంకుస్థాపన చేద్దామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మరియు దేవస్థానం చైర్మన్ మండవ రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు, పిఎసిఎస్ సభ్యులు, మరియు బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు,

# ప్రశ్నించిన. వైఎస్ఆర్సిపి కార్యకర్త ఆర్ఎంపీ డాక్టర్ గిరిధర్, సతీష్ లపై దాడి చేసిన కూటమి గూండాలను వెంటనే అరెస్టు చేయాలి గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం న్యూస్)

కృష్ణాజిల్లా తాళ్ళపాలెంలో ప్రజలకి ఇచ్చిన హామీ అమలు చేయలేదు అని ప్రశ్నించిన వైయస్సార్సీపీ కార్యకర్తలు ఆర్ఎంపీడాక్టర్గిరిధర్,సతీష్నుదాడిచేసినకూటమిగుండలునువెంటనేఅరెస్టుచేయాలనిగన్నవరంజెడ్పీటీసీఅన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు.
గిరిధర్, సతీష్ లు ఇరువురు ప్రభుత్వ పథకాలను ఏది సరిగాఅమలుచేయలేదని అన్నందుకు గాను కూటమి గూండాలు అతి హీనంగా దాడి చేశారు ఈ ఘటనపై పోలీసులకు రిపోర్ట్ చేసిన అరెస్టు చేయట్లేదని ఆమే ఆగ్రహం వ్యక్తం చేశారు.అంటే అధికారం పార్టీకి చెందిన వారు చట్టవిరుద్ధంగా ఎన్ని దాడులు చేసిన వారిని అరెస్టు చేయరా అని పోలీసులను ప్రశ్నించారు. గిరిధర్, సతీష్లపై ఈ తరహా దాడులు, దౌర్జనాలు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారని మండిపడ్డారు.ఈ అనైతిక దాడులను కార్యక్రమాలన్ని ప్రజలు గమనిస్తున్నారని, వారు భవిష్యత్తులో కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.గిరిధర్, సతీష్ కుటుంబాలకు మరల ఏ విధమైన హాని జరిగిన అది పూర్తిగా పోలీసుదే బాధ్యత అని ఆమే అన్నారు.రాష్ట్రంలో వైఎస్సార్ నాయకులు కార్యకర్తలపై ఇటువంటి దాడులు వారి ఆస్తులు ధ్వంసం చేసిన పోలీసులు పట్టించుకోవటంలేదని అన్నారు గన్నవరం లో మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ని అలాగే గ్రామ, గ్రామనా అన్ని గ్రామాల లోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మహిళలపై కూడా అక్రమ కేసులు పెట్టీ జైలుకు పంపారన్నారు.అంతకన్నా వారు చేయగలిగింది ఏమి లేదన్నారు.కూటమి ప్రభుత్వం నికి ప్రజలు తొందరలోనే గుణపాఠం చెపుతారని మరల రాష్ట్రంలో జగన్ , గన్నవరంలో నియోజకవర్గం లోవల్లభనేని వంశీ మోహన్ అధికారంలోకి వస్తారని ఆమే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బిజెపి ముదిరాజ్ కృష్ణయ్య



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

లక్కిరెడ్డిపల్లె మండలం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ముదిరాజ్ బిజెపి కృష్ణయ్య ఎన్నికయ్యాడు బిజెపి కృష్ణయ్య మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నా బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని, రైతులందరికీ అందుబాటులో ఉండి వారి ఏమైనా సమస్యలు ఉంటే చైర్మన్ షఫినాయక్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశాడు నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,కి ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,కి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ కి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ సెకండ్ హ్యాండ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు

# ఏఐఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుమ్మల లవకుమార్ ఎన్నిక



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13

విజయవాడ కేంద్రంగా ఈనెల 11,12 తేదీలలో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్(ఏఐఎస్ఏ)రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ)రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా నుండి ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు తుమ్మల లవకుమార్ ను రాష్ట్ర కమిటీ ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా,అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించామన్నారు.ఇది గమనించిన రాష్ట్ర నాయకత్వం మరో బాధ్యతను నాకు అప్పగించడం జరిగిందన్నారు.నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ,భవిష్యత్తులో సంఘ నిర్మాణానికి కృషి చేస్తూ,విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ తయారు చేస్తామని తెలియజేశారు.

## సీతక రెడ్డి హరినాధబాబు బౌతికాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం బలిజపల్లెలో పేపర్ సిద్దయ్య కుమారుడు సీతక రెడ్డి హరినాధబాబు మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి బౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అనాధ శవం

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొద్దిరోజులుగా అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ నిన్న అనగా శుక్రవారం పై ఫోటోలోని వ్యక్తి మరణించాడు. ఇతని పేరు గాని అడ్రస్ గానీ తెలియకపోవడంతో అతని యొక్క శవమును రాయచోటి గవర్నమెంట్ ఆసుపత్రి మార్చేరిలో చేర్చారు. కావున దయవుంచి ఇతని ఆచూకీ తెలిసినవారు వారి కుటుంబ సభ్యులకు తెలుపవలసిందిగా కోరుతున్నాను. లేదా మీకు ఇతని గురించి తెలిసినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయగలరు.



**గమనిక:**పై ఫోటోలోని వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనేక్రిందినెంబర్లకుసంప్రదించివివరాలు తెలపగలరు. 9121100559, 9121100561

## శ్రీవారి సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి.



**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 13**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి గోపాలకృష్ణ రావు శనివారం ఉదయం విచ్చేశారు.

వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లనుదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించుకు న్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు. డి ఈ ఓ భద్రాజీ , ఏఈఓ నటరాజరావు , సూపర్నెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుధీర్ బాబు ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

## శ్రీవారి సేవలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ సిహెచ్ కీర్తి శనివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకు గా ఆమె బంగారు వాకిటిన ప్రవేశించి స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు .అనంతరం సూపర్డెంటెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం శ్రీవారి జ్ఞాపికను అందించారు. ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.




**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 13**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం నాడు ఉండి వాస్తవ్యుల బండారు వీర రాఘవులు 1,00,116 /-రూపాయలు అన్నదాన కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం అన్నదానం సూపర్నెంట్ కె.వి.ఆర్.ఎస్ కిషోర్ విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## శ్రీవారి ఓరియంటల్ హై స్కూల్ తరపున రాష్ట్రస్థాయి పోటీలకు పవన్ వెంకట్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



దూబచర్ల లో ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కళాశాలలో జరిగిన కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బొండాడ పవన్ వెంకట్ అనే విద్యార్థి సోలో మ్యూజిక్ సన్నాయి వాయిద్యం లో ప్రధమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. విద్యార్థికి శనివారం నాడు దేవస్థానం చైర్మన్ సుధాకర్ రావు మరియు పాఠశాల కరస్పాండెంట్ మరియు ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా ప్రతిభ చూపించి మన దేవస్థానం ఓరియంటల్ హై స్కూల్ పేరు నిలబెట్టాలని ఆశీర్వదించారు .విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శేషు కుమార్, మాస్టార్ కాంతారావు తదితరులున్నారు.

## మార్కెట్ ను అభివృద్ధి దిశగా నడిపిస్తాం,,

**- మార్కెట్ యార్డ్ నీ పరిశీలించిన రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**
**- మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహిస్తాం,,,**



**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 13 జన సముద్రం న్యూస్.**

ప్రతి రైతు కు మేలు జరిగేలా కృషి చేస్తాం,,
మార్కెట్ కమిటీ సమర్థవంతంగా పని చేస్తుంది,,
సమస్యలు పరిష్కరించి ,సదుపాయాలు కల్పిస్తాం,,,
రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్



## షఫీ నాయక్ ను సన్మానించిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నిక కాబడినటువంటి ఎస్ఎండి షఫీ నాయక్ ని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు సన్మానించారు అలాగే శనివారం మంచి రోజు కావడంతో మార్కెట్ యార్డులో చైర్మన్ కుర్చీలో షఫీ నాయక్ ఆసీనులయ్యారు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు టిడిపి కార్యకర్తలు షఫీ నాయక్ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మస్తాన్ టి అహ్మద్ ఇమ్రాన్ ఖాదర్బాషా, అశ్రఫ్, ఇందాద్ మౌలి సాబ్, సాహుల్ అహ్మద్, కారే ఆఫీస్ బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు



కావలి ఆంజనేయులు మండల తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, మల్లీ నాయుడు వీరభద్ర



నాయుడు, గంగాధర్, మహమ్మద్, మెడికల్ స్టోర్ రవి, గోవిందు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## శాసనసభ్యులు ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగిన పిఎసిఎస్ ప్రమాణ స్వీకారం.

**జనసముద్రంన్యూస్ సెప్టెంబర్ 13**
**చింతలపూడి ప్రతినిధి**

చింతలపూడి పట్టణం ఆర్కే కన్వెన్షన్ హాల్లో జరిగిన చింతలపూడి పిఎసిఎస్ చైర్మన్ తిరుమెల్లి రామారావు మరియు సొసైటీ డైరక్టర్లు నందిపాం నాగేశ్వరావు, చిక్కాల శ్రీనివాస రావు ల ప్రమాణస్వీకారం నకు ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ,ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ 20 సొసైటీల చైర్మన్లు హాజరయ్యారు, ముందుగా చైర్మన్ మాట్లాడటం జరిగింది ఆ తర్వాత రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ... చైర్మన్గా నియమితులైన అందరూ కూడా బాధ్యతగా పని చేయాలని ,రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు, శాసనసభ్యులు మాట్లాడుతూ పదవి వచ్చిన చైర్మన్లు డైరెక్టర్లు ఎంతో బాధ్యతగా పనిచేయాలని, రైతుకు కావలసిన ప్రతి ఒక్కటి కొరత లేకుండా పంపిణీ చేయాలని అలాగే ఎప్పటికప్పుడు సొసైటీ అభివృద్ధి విషయంలో ముందడుగు వేయాలని మరియు అనంతపురంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం జరుగుతున్న



సమయంలో నేపాల్ లో ఉన్నటువంటి భారతీయులు తిరిగి స్వదేశానికి తీసుకురావడం లో విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేశ్ చూపించిన చొరవ , కృషి ప్రశంసనీయమని ,అద్భుతం అని కొనియాడారు,
ఆ తర్వాత పదవి వచ్చినవారు జాగ్రత్తగా చేయాలని పదవి రానివారు అసహనానికి లోనవ్వకుండా ఓపికతో ఉండాలని మీ పని మీరు పార్టీకి నిస్వార్థంగా పనిచేయాలని పార్టీ మీకు సరైన సమయంలోమంచిపదవితో మిమ్మల్ని గౌరవిస్తుందని తెలియజేశారు,
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు



జగ్గవరపు ముత్తారెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దాసరి చంద్ర శేషు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు ,బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షురాలు విజయ కుమారి ,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శ్రీనివాసరావు , పార్టీ సీనియర్ నాయకులు చిట్లూరి ధర్మరాజు , కొత్తపూడి శేషగిరిరావు, పాదిలి రాయప్ప, పిఎసిఎస్ చైర్మన్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సహచరుడిగా ప్రజలకు సేవలందిస్తా:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో....8వ వార్డులో పి జి ఆర్ ఎస్**
**- సమస్యల వినతులు అందించిన ప్రజానీకం....**
**- అత్యధిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే రాము**
**- ప్రజలకిచ్చిన హామీలను అమలు చెయ్యడమే లక్ష్యంగా సాగుతున్న....**
**- అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టాం...**
**- స్వఛ్ఛ గుడివాడకు....తీసుకుంటున్న చర్యలు సక్సెస్**
**- ఎన్నికల హామీలన్నీ... కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది**

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.13.**

ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యల పరిష్కరించడంలోనే నాకు సంతృప్తి ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు.
గుడివాడ పట్టణం 8వ వార్డు సచివాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం ఉదయం అధికార యంత్రాంగం తో కలిసి ప్రజా ఫిర్యాదులపరిష్కారవ్యవస్థకార్యక్రమాన్నినిర్వహించారు . స్థానికులతో పాటు పరిసర వార్డులకు చెందిన ప్రజానీకం తమ సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందించారు.
ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే



రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి త్వరగతిన చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టామని, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.
నన్ను నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.అర్జీలను అందించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు.పథకాలు అమలులో ప్రభుత్వ పాలసీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు.
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పథకాల అమలులో సమస్యలు తలెత్తితే గుడివాడ ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన సూచించారు.
ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఏఈ ఉష, ఏడి బాబీరాజు, మున్సిపల్ రాజేష్, ఎలక్ట్రాన్ ఏఈ సత్యనారాయణ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ఆర్నేపల్లి పాండురంగారావు, వడ్డాది నాగరాజు, చీకటి శేషు, తోట వెంకటేశ్వరరావు, సయ్యద్ జబిన్, ఇమాన్యుయల్,, ఏడుకొండల, శారద, తోట వెంకటేష్, మున్సిపల్ రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మిరంపల్లి .బసేశ్వరి జ్ఞాపకార్థం ప్రత్యేక అన్నదానం

భర్త -సత్యనారాయణ,కుమారుడు -మురళీకృష్ణ ,కోడలు-రాజేశ్వరి ,మనవరాలు-యశోదేశ్వరి. ,

**రైల్వేకోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

ఆంధ్రప్రదేశ్ విజయవాడ వాస్తవ్యులు తిరుపతి పట్టణం నివాసులు కీర్తిశేషులు మిరంపల్లి. బసేశ్వరి జ్ఞాపకార్థం వారి శ్రీవారు మిరంపల్లి.
సత్యనారాయణ విజయవాడ పట్టణ వాస్తవ్యులు వారి కుమారుడు తిరుపతి పట్టణం ప్రభుత్వ ఆరోగ్యశాఖ ప్రభుత్వ ఉద్యోగులు మిరంపల్లి. మురళీకృష్ణ, వారి కోడలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు మిరంపల్లి .రాజేశ్వరి, వారి మనవరాలు, మిరంపల్లి. యశోదేశ్వరి, ఆంధ్రప్రదేశ్ తిరుపతి పట్టణము నుండి ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం
ముక్కావారి పల్లె సమీపంలోని పెద్ద ఓరం పాడు పాపిరెడ్డిపల్లి, మధ్యన అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 13/09//2025 అద్భుత అన్నదానం మూడు పూటలా జరిపించి అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్న మిరంపల్లి వారి కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులుముక్కోటిదేవతలఆశీస్సులుజీవితకాలమంత యు నిండుగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా మిరంపల్లి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు
సమాజంలో ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు మరియు పెళ్లిరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొనవలసిందిగా జీవనజ్యోతి ఆనంద నిలయం



శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం .రఘురామయ్య తెలిపారు 9703105755,8501005384,9030068619, 7893603901,9440883354.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ వారి క్షేత్రం.
## వర్షం సైతం లెక్కచేయని శ్రీవారి భక్తులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం నాడు భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి కి ప్రీతికరమైన రోజు కావడంతో వేలాదిమంది భక్తులు ఆలయానికి వర్షం సైతం లెక్కచేయకుండా తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంత క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదాన విభాగాలు భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 91 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆలయ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు

## శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో
## ప్రతి శనివారం 300 మందికి భోజనాలు పంపిణీ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 13**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ దాతలు సహాయం తో ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ వారం దాతలుగా స్థానిక శ్రీ వాసవి ఆటో అండ్ ఎంప్లాయిస్ ఫైనాన్స్ యేచూరి సాంబశివరావు ధర్మపత్ని పద్మావతి కుమారుడు సాయి అవినాష్ ధర్మపత్ని జ్యోతి, కుమార్తె జోషిక మరియు కుటుంబ సభ్యులు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, సభ్యుడు కరాలపాటి శ్రీనివాసరావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, ఆతుకూరి అంజని,కజ్జం రామలక్ష్మి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, ఊటుకూరు వాణి, గుండా కమల, చింత రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఎన్ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవం లో
## పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్, కారంపూడి , సెప్టెంబర్ 13**

నేడు అనగా 14.09.2025 ఆదివారం ఉదయం 10 గం.కు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణం లోని హీరో హెూండా షోరూమ్ ఎదురుగా ఉన్న పాత అక్షర స్కూల్ బిల్డింగ్ నందు నూతనంగా నిర్మించిన ఎమ్ఎన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు.
కావున మండలం లోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు గోళ్ళ సురేష్ యాదవ్ కోరారు.

## ద్వారకాతిరుమల లో ఆర్టీసీ బస్సులు లేక యాత్రికులు తీవ్ర ఇబ్బందులు.
## నుంచునే నీడ లేదు ఎక్కటానికి వెళ్లే పల్లె వెలుగు బస్సు లేదు .





**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 13 ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుండి శనివారం పెద్ద ఎత్తున యాత్రికులు తరలివచ్చారు. తిరుగు ప్రయాణంలో బస్సులు చాలక యాత్రికులు తీవ్ర అవస్తలు పడ్డారు. వర్షం వల్ల బస్టాండ్లోయాత్రికులు నిలబడడానికి కూడా చాలానంత జనంతో బస్టాండ్ పరిసర ప్రాంతాలు నిండిపోయాయి. గుడిసెంటరు, మరియు స్టేట్ బ్యాంక్ సెంటర్ నందు పెద్ద సంఖ్య లో ప్రయాణికులు బస్సులు కోసం పడిగాపులు కాసారు. రాత్రి అయినా సరే బస్టాండ్ లో యాత్రికులు బస్సులు కోసం పడిగాపులు కావాల్సిన పరిస్థితి.ఆర్టీసీ వారు ప్రయాణికుల ఇబ్బందులు అర్థం చేసుకుని శని,ఆదివారాల్లో ఎక్కువ బస్సులు పెంచి యాత్రికులకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి అని యాత్రికులు కోరుతున్నారు.

## పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ గా
## కృతిక శుక్లా నియామకం



**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట,**
**పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 13**

పల్నాడు జిల్లా కు నూతన కలెక్టర్ గా కృతిక శుక్లా ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీచేసింది.

## రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియతులైన శ్రీ గన్నే సుబ్బనరసయ్య నాయుడు గారిని రాజంపేటలో వారి కార్యాలయం నందు ఘనంగా సత్కరించిన రాజంపేట దూదేకుల సంఘం నాయకులు , నేతలు,



**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 13 జన సముద్రం న్యూస్.**

ఈ కార్యక్రమంలో రాజంపేట మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి చెప్పలి కేశవ, టిడిపి సీనియర్ నాయకులు C రసూల్, దూదేకుల సంఘం పార్టీ నాయకులు పాల్గొని సిన్సియర్ టిడిపి నాయకులకి పదవి రావడంపై అందరూ సంతోషం వ్యక్తం చేశారు

## గుండ్లపాడు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు చింతా బయన్నకు ఘన సన్మానం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 13**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో యం.పి.పి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీత చింతా బయన్నకు గ్రామస్థుల ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం చేయటం జరిగింది. తన కృషి , అంకితభావంతో విద్యారంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన బయన్నకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు తోట వీరాంజినేయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని బయన్నకు శాలువా





కప్పి సన్మానించారు. విద్యారంగంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పోలీసు అధికారులకు దొంగతనం చేసిన...
## దొంగలు తమను పట్టుకోండిని-చూద్దాంని సవాల్ విసురుతున్న దోపిడీ దొంగలు

**-చోరీలను చేదించలేని పోలీసులు.**
**- చేదించడంలో వైపల్యంమే కారణమేమో.?.**
**- స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి నిరాకరిస్తున్న చోరీ బాధితులు .**
**- పలుపఏళ్ళు గడిచిన పత్తా పడని దొంగతనం కేసులు.**
**- క్లూస్ టీం,జగిలాలు సంఘటన స్థలాన్ని పరిశీలించిన చేధన లేదు.**
**- వరుస చోరిలతో బెంబేలెత్తి తున్న ఆయ గ్రామాల ప్రజలు.**
**- ఫో.అధికారులపై నమ్మకం కోల్పోతున్న చోరీ బాధితులు....**






**కుందుర్పి,సెప్టెంబర్ 13, జనసముద్రం:**

పోలీస్ అధికారులకు దొంగతనాలను చేసిన దొంగలు తాము పలు గ్రామాలలో ఇళ్లలోనూ దేవాలయాలలోనూవరుసదొంగతనాలనుచేస్తున్నామని,మిరుచేతనైతేమిరుతమను పట్టుకోండి చూద్దామని పోలీసులకు సవాలు విసరుతున్నారు దోపిడీ దొంగలు.ఈనేపథ్యంలోకళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో కుందుర్పి, కంబదూరు, మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో అనేక చోరీలు ఎడాదిగా చోటు చేసుకొంటున్న విషయం పాఠకులకు విదితమే. మెన్న జంబుగుంపల గ్రామంలో ఓ ఇంటిలో ఎవరూ లేని సమయంలో తాళం పగలు గోట్టి నగదు, బంగారు ఆభరణాలు చోరి చేశారు. నిన్న యర్రగుంట మారెమ్మ దేవి ఆలయంలోను తలుపులుకు వేసిన తాళాలను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి వెండి బంగారు ఆభరణాలు ను చోరి చేశారు. నేడు అపిలే పల్లి గ్రామంలో ఓ పోలంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్లు చోరీ చేశారు. మొన్న ,నిన్న ,నేడు , వరస చోరీ ఘటన చోటుచేసుకోవడం గడవకమునుపే , ఇదే మండలంలోని కరిగానిపల్లె -తెనగల్లు గ్రామాల మధ్య రస్తా పక్కన వెలిసిన ఆదిశక్తి అమ్మవారు శశిమాకులమ్మ ఆలయంలో ఆదివారం
వేకువజామున దుండగులు ఆలయం తాళాలు పగలగొట్టి వెండి ,బంగారు , ఆభరణాలును ,నగదును వస్తువులను చోరీ చేశారు. కాగా వరుస చోరీలతో ఆయ గ్రామాల ప్రజలు బేంబేలుఎత్తు తున్నారు. ఇలా మండలంలో జరిగిన చోరీలను ఆచరణలోను పోలీసులు నిఘవుంచి నిందితులను గుర్తించి, చోరీకి గురైన వస్తు సామాగ్రిని రికవరీ చేయాలి, కానీ నిందుతులుపైన ప్రత్యేక నిఘవుంచి పట్టుకోవాలి, కానీ చోరీలను పోలీసులు చేదించే లేక పోయినట్టు ప్రజలుచే తెలుస్తుంది. సమాజంలోని గ్రామాలలో ప్రజలకు దాన, మాన, ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై కలదు. తద్వారా పోలీస్ అధికారులు ఉండబట్టే కాస్త గ్రామాలలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి. వీరు లేకపోతే పరిస్థితి వేరే రకంగా ఉంటుంది ప్రజలు భావించేవారు. చోరీలను ఛేదించడంలో పోలీసులు వైఫల్యమునకు కారణాలేము తెలియ రాలేదు. అయితే మేజర్ చోరీలు జరిగినప్పుడు జిల్లా నుంచి క్లూసు టిం,జగిలాలు సందర్శించిన చోరీ ఘటనలు ఏళ్ల గడిచిన పత్తాపడని దొంగతనం కేసులు. కంబదూరు మండలంలో ఓబుగానిపల్లి కంబదూరులో అనేక దొంగతనాలు జరిగిన ఇంతవరకు పోలీసులు వారిని పట్టుకోలేక పోయారు, కళ్యాణదుర్గం అక్కమ్మ గారి గుడిలో జరిగిన దొంగతనం, ఈరన్న స్వామి దేవాలయంలో చోరీకి నిందితులు ప్రయత్నించారు. నిందితులను కూడా ఇంతవరకు పట్టుకోలేకపోయారు తద్వారా మండలలలో అనేక చోరీ కేసులు డబ్బు, బంగారు ,ఇతర సామాగ్రి, వస్తువులు తదితరవి అపహరించిన సంఘటనలు అనేకం చోటు చేసుకోవడం జరిగింది. ఈ చోరీ కేసులులో పోలీసులు పురోగతి చర్యలు లేకపోవడంతో దొంగతనం బాధితులు పట్ల పోలీస్లు పై నమ్మకం నానాటికీ సన్నగిల్లిపోయింది. కాగా మరికొందరు గృహంలులో దొంగతనాలు వీరు ఇళ్లలో జరిగిన బాదితులు పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడానికి బాదితులు నిరాకరిస్తున్నారు. అయితే దొంగలు మాత్రం అతి తెలివి తేటలు ప్రదర్శనతో దొంగతనాలు చేసి పోలీసులను మిరు మమ్మల్ని చేతనైతే పట్టుకుండి చూద్దామని సవాల్ విసిరడం గమనార్హం. 2022లో తూముకుంటలో ఇంటిపైన చల్లగా గాలి కోసం మిద్దెపై భార్య ,భర్తలు నిద్రిస్తుండగా దొంగలు ఇంటిలో చొరబడి బీరువాన్ దాడి చేసి, బీరువాలో దాచిన 14 తొలాలు బంగారును దుండగులు తస్కరించిన ఘటన ఇందుకు తార్కణం. కెనరా బ్యాంకులో రూ,36,000లును డ్రా చేసుకొని రాగా పట్టపగలే అందరూ ప్రజలు చూస్తుండగా ఓ మహిళ చేతులో చోరిచేసిన వ్యక్తి అపహరణం, చేశారు. మండల కేంద్రమైన కుందుర్పిలో ఓపెయింటింగ్ దుకాణంలో రాత్రి దొంగలు పడి తలుపులు తాళంను తెరిచి లక్ష రూపాయలు తస్కరణ చేశారు, రైతుల పొలాలలో పలు గ్రామాల్లో వ్యవసాయ పరికరాలును రైతులువి చోరి చేశారు, ఎర్రగుంటలో బ్రహ్మయ్య, రుద్రంపల్లిలో శివాలయంలో హుండీలు చోరిలు జరగాయి, పోలీసుల్లో మంచి మేధస్సు కల పోలీసులు మేధావులు కలరు. కాసులకు ఆశ పడి చోరీ నిందితులకు ఊతం ఇచ్చేలా ప్రోత్సహించే చెడు పోలీసులు లేకపోలేదున్న అనుమానాలు ప్రజలు హృదయం లో నెలుకొన్నాయి.తద్వారా చోరీలను తక్కువ కాలంలోనే ఎందుకు చేదించలేక పోతున్నారు. అసలు సిసలు లోపం ఎక్కడ ఉంది అంతు చిక్కడం లేదని ప్రజలు గ్రామంలులోను బహిరంగ చర్చించుకుంటున్నారు. దొంగతనాలు పైన పోలీసులు నిఘ పెట్టి నిందితులను గుర్తించలేకపోతున్నారు. ప్రేక్షక పాత్రకు పోలీసులు పరిమితం అయ్యారా? అనే విమర్శలు ప్రజల్లో సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. గ్రామాలలో పోలీసులు గత తప్పిన గస్తినితోనే అధికంగా చోరీలు అదికమవుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందుతున్నారు .దింతో చోరీలు జరిగిన బాధ్యతలను విలేకరులతో న్యాయం జరగలేదని వాపోతున్నారు. ఇంటిలో దొంగతనం జరిగే నష్టపోయిన వారి భవిష్యత్తులో అధికారుల దర్యాప్తులో పత్త పడితే తమకు రికవరీ చేస్తారన్న పోలీసులపై నమ్మకం లేకపోగా ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడానికి నిరాకరిస్తున్నట్లు తెలిసింది. ప్రతి నెల చివరన ఎస్పైలకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోను నేర సమీక్ష సమావేశంను నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే ఎస్పీ అధికారి చోరీ కేసులను త్వరత గతిన ఛేదించాలని ఎస్ఐలకు పోలీసులుకు నెత్తి నోరు కొట్టుకునేలా ఆదేశించిన ,ఎందుకు చోరీలు చేదించలేకపోవడం శోచనీయంగా వుంది. జంబు గుంపుల గ్రామంలో బంగారు గొలుసు చోరీ చేశారు .గతంలో యువ ఎస్ఐ టిపి, వెంకటస్వామి ఆఘమేఘాల మీద చోరీ జరిగిన సంఘటన సంఘటన స్థలాన్ని సందర్శించి, 24 గంటల సమయం గడవకమునుపే చోరీ ఘటనను చేదించి రెండు తొలాల మెధ చైనను బాధితులు భాగ్యమ్మకు అప్పజెప్పి, ప్రజలతో ఎస్పీ అధికారితో ఆయన యస్ఐ హర్షం,అభినందనలును అందుకున్నారు. ఎస్సై అంటే ఇలా ఉండాలని ప్రజలు అయనను బేష్ అని ప్రశంసించారు. కానీ అధికారులు గస్తి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు రికార్డుల్లో మాత్రం దర్శనమిస్తున్నాయి తప్ప ఆచరణకు నోచుకోలేదని ప్రజలలో విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా అనంతపురం జిల్లా ఎస్పీ ఉన్నతాధికారి వెంటనే స్పందించి మండలంలో జరుగుతున్న వరుస చోరీల పై నిందితులను గుర్తించేలా, చోరీ కేసులును పురోగతి చేదించేలా చర్యలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## మార్కెట్ చైర్మన్ సన్మానించిన నిమ్మనపల్లి పవన్ కుమార్, పెద్దపల్లి శేఖర్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్ ని సన్మానించిన మండల జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్, లక్కిరెడ్డిపల్లి మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన షఫీ నాయక్ ని లక్కిరెడ్డిపల్లి మండలం జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్, ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు మరియు ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.
గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డ్ కు పూర్వ దశకు తీసుకువచ్చి అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మార్కెట్ యార్డ్ ను





అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని షఫీ నాయక్ ను కోరారు నాయక్ మాట్లాడుతూ అన్ని వేలల రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యను నా సమస్యగా భావించి సమస్యలను తీర్చుతూ కూటమి ప్రభుత్వానికిమంచిపేరుతీసుకువస్తానని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో మండల జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్, ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్, బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, తెలియుత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, కావలి ఆంజనేయులు భాస్కర్, మల్లీ, సంజీవరాజు, మహమ్మద్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## గురుకుల పాఠశా ఆకస్మికంగా తనిఖీ
## -విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ కోహెడ**
**సెప్టెంబర్ 13: ( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.
వంటగదిని పరిశీలిస్తూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా ఇంప్లిమెంటేషన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డైలీ స్టాక్ రిజిస్టర్ను వెరిఫై చేస్తూ రోజువారీగా తీసుకుంటున్న సామాగ్రిని తూకం వేసి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి మెరుగుపరచాలని ప్రభుత్వం గురుకులాల్లో ప్రతి ఒక్క విద్యార్థిపై ఎంతో డబ్బు ఖర్చు చేస్తుందని




తెలిపారు. నాణ్యమైన ఆహారాన్ని రుచికరంగా విద్యార్థులకు అందజేయాలని గురుకులం ప్రిన్సిపల్ నుండి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు విద్యార్థుని తన సొంత పిల్లల్లాగా అనుకొని వారికి అన్ని సదుపాయాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

# ఎస్సీ హాస్టల్లో పేరెంట్స్ సమావేశం నిర్వహణ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశానికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజు అధ్యక్షతవహించి,సమావేశాన్నిఉద్దేశించిమాట్లాడుతూ విద్యాసంవత్సరంలో హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రుల చేత ప్రతి మూడు మాసాలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరంలో మొదటి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

విద్యార్థులకుప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారము విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలియజేశారు.నూతనంగా ప్రభుత్వము పెంచిన మెస్‌చార్జీల ప్రకారము,పెంచిన కాస్మోటిక్ ప్రకారము విద్యార్థులకుఅందిస్తున్నామని తెలియజేశారు.

విద్యార్థులను పాఠశాలకు,హాస్టల్ కు సక్రమంగా పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

మెనూప్రకారంఅల్పాహారము,రాగిజావా,అరటిపండ్లు ,స్నాక్స్ ,రాత్రి భోజనము అందిస్తున్నామని, అదే విధంగా విద్యార్థులకు సకాలంలో వైద్య పరీక్షలు





నిర్వహిస్తున్నామని,కాస్మోటిక్ చార్జీలు ,ప్రభుత్వం అందిస్తున్న నోట్ బుక్స్, దుప్పట్లు,జంపు కాణాలు ఇచ్చామని తెలిపారు.

శీతాకాలంలో రగ్గులు ప్రభుత్వము ఇస్తుందని తెలిపారు.వారానికి రెండుసార్లు చికెన్ భోజనము, ఐదురోజులు కోడిగుడ్లు, అందిస్తున్నామని తెలిపారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నామని ఆరోగ్య సూత్రాలు పాటిస్తున్నామని ఆయన అన్నారు.


ఈ విద్యా సంవత్సరంలో హాస్టల్ విద్యార్థులను విహార-వినోదయాత్రకుతీసుకెళ్లే ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయులురామారావు, రిటైర్డ్ టీచర్ వంగాల శేఖర్ రెడ్డి,సిహెచ్ఓ శ్రీనివాస చారి,టీచర్ కాజా మాట్లాడుతూ,విద్యార్థులు హాస్టల్లో క్రమశిక్షణతో మెలిగిప్రభుత్వంఅందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రుక్సానా,ఆశా వర్కర్ శ్రీదేవి, హాస్టల్ సిబ్బంది నాగమణి కలమ్మ తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేయండి BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం

**- వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచన**
**- పార్టీకి పూర్వయుగం తెస్తాం - జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు.

పార్టీనినియోజకవర్గంలోమరింత పటిష్టం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

అనంతరం మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్ మాట్లాడుతూనియోజకవర్గంలో పార్టీకి పూర్వయుగం తీసుకొచ్చేలా కృషి చేస్తాం మని కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తే విజయాన్ని సాధించడం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, ఆమనగల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్ రావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ భవిశ్వత్ ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుంది.
## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

ఉట్నూర్:- పట్టణంలోని హెచ్ కే జి ఎన్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయులు శ్రీ కోరెంగా సీతారాం పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని వారికి వారికుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలతో సత్కరించడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ వేలాది మందికి విద్య బుద్దులు నేర్పి ఎంతో మందిని మేధావులుగా తీర్చి దిద్ది దేశానికి జ్ఞానులని అందించే శక్తి కేవలం ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందన్నారు.నాలుగు గోడల మధ్యన బోధించే విద్యనేఅన్నిరంగాలలోవిద్యార్థులకిఉపయోగపడుతుం దని తద్వారా ఈ దేశమే నిర్మాణం అవుతుందని అన్నారు.





అంతటి శక్తి ఉన్న ఉపాధ్యాయులని ప్రజలందరూ గౌరవించుకోవాలని సూచించారు.

-ఎమ్మెల్యేగా నేను ఈ స్థానంలో ఉండి ప్రజల యొద్దకివెళుతూప్రజలతో మాట్లాడగలుగుతున్నాను, సేవ చేయగలుగుతున్నాను అంటే చిన్ననాడు నాకు నేర్పిన ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ,
## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**జనసముద్రం న్యూస్ , సెప్టెంబర్ 13,మంచిర్యాల జిల్లా :**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం రోజున చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులను, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున తో కలిసి శంకుస్థాపన చేశారు.





ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో త్రాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సాగర్ కుడి కాలువ లో వ్యక్తి మృతదేహం లభ్యం

**జనసముద్రంన్యూస్,విజయపురిసౌత్, సెప్టెంబర్ 13**

నాగార్జునసాగర్ కుడి కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది.విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురజాల మండలం రెంటాలకు చెందిన పల్లె అంజిరెడ్డి(35)అప్పుల బాధతో మనస్తాపానికి గురై తాళ్లపల్లి కుడి కాలువ లోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు పేర్కొన్నారు.బుగ్గవాగు వద్ద అంజి రెడ్డి మృతదేహం గుర్తించినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



# మిర్జాపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన వర్షపు నీరు
## - ప్రయాణాలకు అంతరాయం



**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 13**
**చిన్నశంకరంపేట మండలం, మెదక్ జిల్లా**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల పరిధి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని కురిసిన భారీ వర్షానికి శుక్రవారం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని మిర్జాపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెదక్-చేగుంట నుండిగవ్వలపల్లి,సంగాయిపల్లి,మదూర్,మిర్జాపల్లి గ్రామం నుండి శేరిపల్లి,నార్సింగి 44వ జాతీయ రహదారికి కలిసే ఈ బీటీ రోడ్డు ఉంది. ఈ గ్రామాల ప్రజలు మిర్జాపల్లి రైల్వే స్టేషన్ నుండి పలు రైళ్లలో వందలాది మంది కూలీలు, వ్యాపారస్తులు,ఉద్యోగులు,ప్రజలు నిత్యం నిజామాబాద్, సికింద్రాబాద్ పట్టణాలకు రాకపోకలు చేస్తుంటారు. మిర్జాపల్లి స్టేషన్ దిగి వివిధ గ్రామాలకు వెళ్లాలంటే ఈ బ్రిడ్జి కింద నుండి వెళ్ళాలి.నడుముల మట్టు నీళ్లు ఉండడంతో వాహనాలు ప్రజలు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నీరును మోటార్ల ద్వారా తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మొన్న కురిసిన భారీ అకాల వర్షాలకు కూలిన ఇల్లు
## రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితుని ఆవేదన

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సైదాపూర్ సెప్టెంబర్ 13**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామ వాసి జేరిపోతుల రాజు తనకు ఉన్న పురాతనమైన ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలింది వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షం పురాతనమైన గోడలపై రేకులు వేసుకొని నివాసం ఉంటున్నట్టు తెలిపారు ఇటీవల కురిసిన భారీ వర్షానికి గోడలు కూలిన సమయంలో అందులో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగా లేదు అని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కూలిన ఇంటిలోనే కుటుంబంతో సహా ఉంటున్నాను అని ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ నిరుపేద కుటుంబానికి చెందిన నాకు రెండవ విడతలోనైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలి అని తెలిపారు ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో నైనా ఎలాంటి లబ్ధి చేకూరలే లేదు అని కూలి చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్న జేరిపోతుల రాజు కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకొని నిరుపేద కుటుంబానికి చెందిన జేరిపోతుల రాజుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలి అని ఎస్సీ కాలనీవాసులు తెలిపారు.

# గొమారి ఆదిరెడ్డి మరణం పట్ల బిఆర్ఎస్ నేతల సంతాపం



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.13) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గొమారి సుధాకర్ రెడ్డి తండ్రి గొమారి ఆదిరెడ్డి శనివారం రోజున ఉదయం స్వర్గస్తులయ్యారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి పట్టణం హుస్నాబాద్ ప్రాంతంలోనివారి నివాసానికి వెళ్లి ఆదిరెడ్డి భౌతికదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారికుటుంబసభ్యులనుపరామర్శించి,ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

ఆదిరెడ్డి మృతిపట్ల వారు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబానికిభగవంతుడుశాంతిని,ధైర్యాన్నిప్రసాదించాలని ఆకాంక్షించారు.

# జాతీయ బృంద గీతాల పోటీలు భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ


**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

మహబూబాబాద్ పట్టణంలోని నిర్వహించిన జాతీయ బృంద గీతాల పోటీలు భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థినిలు హిందీ మరియు సంస్కృత విభాగము లో విజయం సాధించారు విద్యార్థులు యొక్క శ్రమ చాలా గొప్పది అని కార్యక్రమ నిర్వాహకులు పిల్లలని అభినందించారు అనంతరం గీతాంజలి హై స్కూల్స్ డైరెక్టర్ శ్రీ కె రామకృష్ణ మాట్లాడుతూ చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి విజయం అయినా సాధించవచ్చు అని విద్యార్థులనుఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు, అలేఖ్య , చైత్ర , గీతిక, జ్యోతిక,




పవిత్ర, అక్షిత, ఆశ్రిత, అక్షిదశ్రీ లు అక్టోబర్ 11 వ తారీకు హైదరాబాదులో జరగబోయే రీజనల్ పాటల పోటీలకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మమత మరియు మాధవి ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

# కోరుట్ల సిఐకి.పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**

జగిత్యాల జిల్లా కోరుట్ల సిఐ సురేష్ బాబు కి.. ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'ఆధ్వర్యంలో శనివారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల సిఐ కార్యాలయంలో ఆయనను ప్రెస్ క్లబ్'కార్యవర్గం అంతా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్,గౌరవాధ్యక్షులు ఉదయ్,గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య,ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్ సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్. మహ్మద్ జాకీర్ హుస్సేన్. లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా**
**హుజూరాబాద్ సెప్టెంబర్ 13**

హుజురాబాద్ మండలం, పెద్దపాపయ్యపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో, శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి వృద్ధులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ కళ్లను పరీక్షించుకున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు పలు సూచనలు, సలహాలు అందించారు. కంటి చూపు మందగించడం, ఇతర సమస్యలు ఉన్నవారికి చుక్కల మందులు కూడా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, కంటి చూపు ఎంతో ముఖ్యమని, సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని ఎంపిక చేసి, వారికి త్వరలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని ఆమె తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం పేదలకు ఎంతో ఉపయోగపడిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# గెల్లి రవి ఇంట్లో వరుసగా విషాదలు



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
**హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**

గెల్లి అరుణ గారి మృతి పట్ల ఆమె భౌతిక కాయంపై నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు....
హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి రవి అర్చన ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొన్నాయి మొన్న మూడు రోజులక్రితంవారి తండ్రిగారైన కీర్తిశేషులు గెల్లి అప్పారావు మరణించగా ఆ విషాదం తేరు కోకముందే .
వారితల్లిగారైనగెల్లి అరుణ గుండెపోటుతో మరణించడం గెల్లి రవి కుటుంబంలో వరుసగా తల్లిదండ్రులు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు...
కీర్తిశేషులు గెల్లి అరుణ గారి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆమె భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు
ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా,
పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, సమ్మెట సుబ్బరాజు జక్కుల మల్లయ్య,ఎంఏ అబ్దుల్ మజీద్,బొడ్డు గోవిందరావు,కోలపూడి యోహాన్,చిన్నం శీను,చింతకాయల సైదులు,కస్తాల దిల్,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.13)జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలం అనాజిపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ సోదరుడు బాత్క నవీన్ యాదవ్ పరమపదించారు.శనివారం రోజున వారి స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబానికి పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.వారి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు.వారితో పాటు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# మధ్యాహ్న భోజన కార్మిక సంఘం 4వ జిల్లా మహాసభలు జయప్రదం

**- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు ప్రతినెలా 10 వేలు రూపాయలు వేతనం చెల్లించాలి**
**- పెండింగ్లో ఉన్న 9 నెలలు కోడి గుడ్ల బిల్లులు, 9,10 విద్యార్థులు మెనూ చార్జీలు 4 నెలలు వెంటనే చెల్లించాలి.**
**- పెండింగ్లో ఉన్న బిల్లులు, జీతాలు చెల్లించాలని ఎంఈఓ ఆఫీసుల ముందు ధర్నాలకు సిఐటియు పిలుపు**





**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభలను శనివారం రోజున మంచిర్యాల పట్టణంలో నిర్వహించడం జరిగింది. ముందుగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘంజిల్లాఅధ్యక్షురాలుదాసరిరాజేశ్వరి సీఐటీయూజెండా ఆవిష్కరణ చేశారు.
దాసరి రాజేశ్వరి అధ్యక్షతన మహాసభ ప్రారంభం జరిగింది. ముందుగా ఈ మధ్యకాలంలో మరణించినఅమరవీరులకుసంతాపంతెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా లిదుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై , ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై చర్చించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, పాఠశాలల్లో ఉదయం టిఫిన్లు పెట్టాలని ఒత్తిడి చేయడం వల్ల కార్మికులు సుమారు 80 వేల నుంచి 1 లక్ష రూపాయలు అప్పు చేసి టిఫిన్లు పెట్టారు. ఆ టిఫిన్ బిల్లులు, జీతాలు నేటికీ చెల్లించలేదు.
. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని గద్దనెక్కింది. నేటికీ సంవత్సరం గడిచినప్పటికీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా 9 నెలల కోడిగుడ్ల బిల్లులు, 9, 10 విద్యార్థుల మెనూ చార్జీలు4నెలలవి చెల్లించలేదు.
ఒకవైపు కూరగాయాల ధరలు, నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతున్న విద్యార్థుల మెనూ ఛార్జీలు మాత్రం పెంచడం లేదు. 25 ఏళ్లుగా పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత,ప్రమాదాభిమా , పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ఐడి కార్డులు యూనిఫామ్ లుఇవ్వాలనిఎన్నిసార్లుప్రభుత్వాలకు మొరపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.
లిగోమాస ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని మధ్యాహ్న భోజన కార్మికులందరూ మన సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.
లిదాసరి రాజేశ్వరి, ఎండి.రఫీయా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..
పండగ వచ్చిన బిల్లులు లేక జీతాలు లేక కుటుంబాలతోదసరాపండుగఎలాజరుపుకోవాలి...?
రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు , జీతాలు చెల్లించకపోతే సోమవారం అనగా సెప్టెంబర్ 15 వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) పిలుపునిచ్చింది.
అనంతరం నూతన జిల్లా కమిటీని 20 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిపారు
దాసరి రాజేశ్వరి జిల్లా అధ్యక్షురాలు , కరిమా, సేపురి లక్ష్మి, వసంత,వరలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు, గడ్డం లక్ష్మి కోశాధికారి , ఎండి.రఫీయా జిల్లా కార్యదర్శి , సరిత సుభద్ర జ్యోతి మదనమ్మ జిల్లా సహాయ కార్యదర్శులు, సభ్యులు సునీత బుచ్చమ్మ రాజమ్మ ఉన్నారు.
ఈ మహసభలో అంబటి లక్ష్మణ్ సిఐటియు జన్నారం మండల కన్వీనర్ మరియు జిల్లాలోని 16 మండలాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.
డిమాండ్స్:- పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 20 రూపాయల మేనూ చార్జీలు పెంచాలి.
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేల రూపాయల వేతనం చెల్లించాలి.
ప్రభుత్వం చేపట్టిన సంక్షేమా పథకాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టించిన టిఫిన్ డబ్బులను వెంటనే చెల్లించాలి
కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పెన్షన్, 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.
ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదిని ను నిర్మించాలి.
గ్యాస్ ను, కోడిగుడ్లను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి
మధ్యాహ్న భోజన కార్మికులపై అధికారుల బెదిరింపులు ఆపాలి.
మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దు.

# మత్స్యశాఖ మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13,**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మంచిర్యాల జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం రోజున భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ యాత్రాదానం

## హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న వెల్లడి.

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 13:**
**( కోహెడ ప్రసాదరావు)**

టీజీఎస్ ఆర్టీసీ యాత్రాదానం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఈ విషయాలు వెల్లడించారు.వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాలు తదితర ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్ర యులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహార యాత్రలకు తీసుకుని వెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న తెలిపారు. వ్యక్తులు తాము జరుపుకునే సంతోషకరమైన రోజున తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు టీజీఎస్ ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. మనం చూపించే చిన్న సహాయం, ప్రేమ, అనాథలు, వృద్ధులు, దివ్యాంగుల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని, వారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతి నిధులు,అసోసియేషన్,కార్పొరేట్ సంస్థలు, ఎన్నారై లు, ఎన్జీవో లుస్పాన్సర్ చేసి, అనాథలు, నిరా శ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ చెందిన దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్ల వచ్చని తెలిపారు. యాత్రాదాన కార్యక్ర మాన్ని సమర్ధనం తంగా అమలు చేసేందుకు రాష్ట్రం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేసే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకంగా రూపొందించి నట్లు వెల్లడించారు. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా సూపర్ లగ్జరీ, ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు,



బస్సులను విహార యాత్ర లకు సంస్థ ఏర్పాటు చేస్తుందని వివరించారు. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని,బుకింగ్‌కొరకు9959225930,7382852772నెంబర్ కి సంప్రదించాలని తెలియజేశారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం,సెప్టెంబర్ 14.2025

# రోడ్డు రవాణా కార్మికుల ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి: గండు ఉపేందర్ గౌడ్.




**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**
**హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**

రవాణా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం హామీలు అమలు చేయాలని, ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కన్వీనర్ గండు ఉపేందర్ డిమాండ్ చేశారు.

శనివారం పాత బస్టాండ్ ప్రాంతంలో సెప్టెంబర్ 19న నూతనకల్ పట్టణంలో జరిగే జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిన్నదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వారికి హామీ ఇచ్చిన 12,000 సాయం ఇప్పటికీ రాకపోయిందని విమర్శించారు.

డీజిల్, పెట్రోల్, ఇన్సూరెన్స్ ఖర్చులు పెరిగినా ఆదాయం తగ్గిపోవడంతో ఆటో కార్మికులు కష్టాల్లో ఉన్నారని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఐక్య ఉద్యమాలు అవసరం అని కార్మికులు ఐక్యతతో జిల్లా మహాసభను జయప్రదం చేయుటకు కదలి రావాలని ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు రామాల అనిల్ కుమార్, తండు వినోద్, విజయ్ కుమార్, సంపంగి చందు,రఫీ, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భాష హిందీ బాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి: ఆర్ సి ఓ సేరు శ్రీధర్

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: సెప్టెంబర్ 13:**

జాతీయ భాష హిందీ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ తెలిపారు.

లక్షెట్టిపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాలలో శనివారం ముందస్తుగాహిందీ దివస్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మాతృభాష తెలుగు ఇంగ్లీష్ తోపాటు హిందీ భాష వస్తే ప్రపంచంలో ఏ చోటనైనా జీవించవచ్చు అన్నారు. హిందీ భాష రాజవాసి అని హిందీ భాషా ప్రచారం కోసం గత రెండు వందల సంవత్సరాల నుండి వ్యోహార్ రాజేంద్ర సింగ్ తోపాటు భారతేందు హరిచంద్ర లాంటి వాళ్లు కృషి వల్లనే ఈరోజు హిందీ భాష రాజభాషగా రాజ్యాంగం సెప్టెంబర్141949సంవత్సరంలోప్రకటించిందన్నారు. స్వాతంత్రం తీసుకువచ్చే సమయంలో మహాత్మ గాంధీ, నెహ్రూ,పటేల్ తదితరులంతా హిందీ భాషని మాట్లాడే వారిని గుర్తు చేశారు.







కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ప్రతి ఒక్కరు హిందీ భాషను నేర్చుకుంటున్నారని తెలిపారు. పలు వ్యాపార లావాదేవీలు నిమిత్తం ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష రాదు కాబట్టి హిందీ మాట్లాడంతోనే వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. మన ప్రాంత వాసులకు హిందీ ఎక్కువగా మాట్లాడడం వస్తుంది కాబట్టి హిందీకి అంత ప్రాధాన్యత లభించిందన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాల్లో సైతం హిందీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి హిందీ భాష ప్రచారం చేస్తున్నారన్నారు. మనం కూడా తప్పకుండా హిందీ భాష నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మంగ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి హిందీ విద్యను నేర్చుకున్నట్లయితే ఉన్నత స్థాయి విద్య వరకు చాలా ప్రావీణ్యం లభించడంతోపాటు మాట్లాడడం రాయడం సులభంగా వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ భాష అయిన హిందీను కచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. ముందుగా హిందీ ఉపాధ్యాయులు ఆర్సిఓ శ్రీధర్ ప్రిన్సిపల్ మంగ నుశాలువానుతో ఘనంగా సన్మానించారు. హిందీ దివస్ ను పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పాటలు నృత్య పోటీలు ఏర్పాటు చేయగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, శైలజలను ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిరెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు చింతల

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(సెప్టెంబర్.13)జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గౌమారి సుధాకర్ రెడ్డి తండ్రి గౌమారి ఆదిరెడ్డి శనివారం ఉదయం స్వర్గస్థులయ్యారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి పట్టణ హుస్నాబాద్ లోని వారి నివాసానికి వెళ్ళి ఆది రెడ్డి భౌతిక దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.



# జిల్లాలో ఘనంగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల తల్లిదండ్రుల సమావేశం

## జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి మాడిశెట్టి నరసింహస్వామి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13**

మహబూబాబాద్ జిల్లా,సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల మొత్తం (24) వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ (తల్లిదండ్రుల సమావేశము)ఏర్పాటు చేయడము జరిగినది. అన్ని వసతి గృహాలలో తల్లిదండ్రులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారి విలువైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది, అట్టి సూచనలు సలహాలు తూచా తప్పకుండా పాటించి భవిష్యత్తులో అన్ని వసతి గృహాలు సజావుగా నడపడానికి ఎంతో తోడ్పడు తున్నవి ఇట్టి వసతి గృహాలలో వసతి గృహ అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని విజయవంతము చేయనైనది, ఇట్టి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి, ఎస్సీ బాయ్స్ హాస్టల్ బలపాల, బాలికల హాస్టల్ కురవి , మరిపెడ , లలో స్వయంగా పాల్గొని విజయవంతముగా చేశారు

# శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీషీటర్ బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్ అమలు

## నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత

**జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 13)**
**జగిత్యాల నియోజకవర్గం**

హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు సహా 20 కేసుల్లో నిందితుడిగా బండి శ్రీకాంత్...

శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం:జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండిఏతరాల శ్రీకాంత్..



# ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్పై ఏనుగు దాడి





**జనసముద్రం న్యూస్, మదనపల్లి,**
**పలమనేరు, సెప్టెంబర్ 13:**

సెప్టెంబర్ 13, శనివారం ఉదయం 5:45 కి గంగవరం, పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో చొరబడిన ఒంటరి ఏనుగు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్పై దాడి చేసింది. ఏనుగును అడవిలోకి మళ్లించేందుకు ప్రయత్నిస్తుండగా వెనక్కు తిరిగిన ఏనుగు సుకుమార్పై పడిపోవడంతో ఆయనకుతీవ్రగాయాలయ్యాయి.హుటాహుటినపలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूज Janasamudram News జనసముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram